

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 20 | ఆగస్టు | 2025 | పేజీలు : 18

## కేంద్ర సర్కార్...
# రైతు ద్రోహి




- తెలంగాణ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ సర్కారు రాజకీయ కుట్రలు
- తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలి
- బీజేపీ సర్కారు కుట్ర పూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్ర రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు
- రైతులకు న్యాయం జరిగే వరకు మా ఆందోళన కొనసాగిస్తాం
- ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం యూరియా కేటాయించాలంటూ
- ఢిల్లీలో ధర్నా చేసిన ఎంపీలు

2 లో



# వీడని వాన..

## ఉమ్మడి జిల్లా లో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదులు

## పంటలకు తీవ్ర నష్టం... దెబ్బతిన్న రోడ్లు



**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 19...**


అల్ప పీడన ప్రభావంతో ఉమ్మడి జిల్లాలో వర్షం వీడడం లేదు. ఎడతెరిపి లేకుండా వాన కురుస్తునే ఉంది. వాగులు, చెక్ డ్యాంలు వరదతో పరవళ్లు తొక్కుతున్నాయి. భారీ వర్షానికి జలపాతంలో వరద ఉదృతి పెరిగింది. చెరువులకు భారీగా వరద నీరు చేరి పరవళ్లు తొక్కుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. పాఠశాలలకు వెళ్లుతున్న విద్యార్థులు మొదలుకొని మిగతా 2లో..



## బారీ వర్షం... బొగ్గు ఉత్పత్తికి
# అంతరాయం

మల్హార్, ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య :భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని చెరువులు, కుంటలు నిండు కుండలను తలపిస్తున్నాయి. మల్లారం ఆరే వాగు, బొగ్గుల వాగు, మానేరు నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మండల కేంద్ర మైన తాడిచర్ల లోని కాపురం చెరువు మత్తడి దూకి మిగతా 2లో..

## ఊకల్ నాగేంద్ర స్వామికి
# ప్రత్యేక పూజలు



2 లో

## వరదలో చిక్కుకున్న నలుగురిని ప్రాణాలతో కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

- చేపల వేటకు వెళ్ళరాదు
- అప్రమత్తంగా ఉండాలి
- కుటుంబ సభ్యులకు అప్పగింత

డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు,యస్ ఐ శ్రీకాంత్ రెడ్డి



3 లో



## బారీ వర్షం... బొగ్గ ఉత్పత్తికి అంతరాయం

మొదటి పేజీ తరువాయి..

ప్రవహిస్తోంది. తాడిచర్ల ఓపెన్ కాస్ట్ లో భారీగా వర్షపు నీరు చేరడంతో బొగ్గ ఉత్పత్తి నిలిచిపోయింది. ఓపెన్ కాస్ట్ లో రోజుకు లక్ష మెట్రిక్ టన్నుల ఓబీ, ఆరు వేల మెట్రిక్ టన్నుల బొగ్గ ఉత్పత్తి జరుగుతుంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా 18 వేల మెట్రిక్ టన్నుల బొగ్గ, మూడు లక్షల మెట్రిక్ టన్నుల ఓబీ పనులకు అంతరాయం ఏర్పడిందని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, మేనేజర్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఊకల్ నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు



గీసుగొండ ఆగస్ట్ 19 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని ఊకల్ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం చివరి మంగళవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు డా.సముద్రాల సుదర్శన్ ఆచార్య, శ్రీమాన్ సముద్రాల శ్రీహర్ష శరవణ కుమార్ మాట్లాడుతూ శ్రావణమాసం చివరి వారం కావడంతో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసినట్లు తెలిపారు.ఉదయం నుండే స్వామి వారికి పలు రకాల అర్చనలు,పూజలు చేసినట్లు పేర్కొన్నారు.

## గంగారం కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ ను సన్మానించిన గ్రామస్తులు



కాటారం, ఆగస్టు 19 , మేజర్ సూర్య న్యూస్: ఇటీవల జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా ఎన్నికై ప్రశంస పత్రాన్ని అందుకున్న గంగారం గ్రామపంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ ను మండల ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు గద్దల రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. తెలంగాణ గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ బెల్లయ్య నాయక్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా కర్ణాకర్ అవార్డు నందు కొన్నారు. గంగారం గ్రామపంచాయతీ కార్యదర్శి నిధులను నిర్వహిస్తున్న కర్ణాకర్ కు అవార్డు రావడం పట్ల గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జిల్లెల ఓదెలు యాదవ్, పాల్గొన్నారు.

# వీడని వాన..

మొదటి పేజీ తరువాయి..

ఉద్యోగుల వరకు ఇబ్బంది పడుతున్నారు. గొడుగులు పట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వార్తలు వస్తు న్నాయి. మంగళవారం మహాముత్తారం మండలం లోని ముత్తారం-యామనపల్లి కేశవా పూర్- పెగడపల్లి గ్రామాల మధ్య ప్రవహిస్తున్న పెద్ద వాగు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టలో భాగంగా ఉన్న అన్నారం సరస్వతి బ్యారేజికి వరద ఉధృతి కొనసాగు తుంది. మంగళవారం ఉదయం 67,356 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఏటూరు నాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరుతుం డటంతో మంగళవారం సాయంత్రం గోదావరి నీటి మట్టం 14.41 మీటర్లకు చేరుకుంది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. వాజేడు మండలం టేకుల గూడెం శివారులోని రేగుమాగు వాగు పొంగి ప్రవహిస్తుంది. దీంతో తెలంగాణ -ఛత్తీస్ గఢ్ రాకపోకలు నిలిపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఛత్తీస్ గఢ్ ప్రయాణం చేయాల్సి వస్తే భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మీదుగా వెళ్లాలని సూచిస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాల కారణంగా వాగులు , వంకలు నీరు పారుతున్న రహదారులపై ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.

### పంటలకు తీవ్ర నష్టం...

పంటల్లోకి వరద నీరు చేరడం, నీటి ప్రవాహానికి పంటలు మునిగి పోవడం వల్ల పంటలకు తీవ్ర నష్టం జరిగినట్లు రైతు సంఘాల నేతలు తెలిపారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పంట పొలాట్లో ఇసుక మేటాలు వేశాయి. పంట పోలాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో వరి కుళ్లి పోతుంది. నీరు నిలిచి ఉన్న చోట పత్తి మొక్కలు వాడిపోయి పడిపోతున్నాయి. ఏటూరునాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు తన వరి పొలంలో ఇసుక మేటలు వేశాయని కంట తడి పెట్టింది. వర్షాలు లేక ఇబ్బందులు పడిన రైతులకు వరుసగా కురుస్తున్న వర్షాలతో నష్టం వాటిల్లుతుంది.



### దెబ్బ తిన్న రోడ్లు...

అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో ఉమ్మడి జిల్లాలో రోడ్లు దెబ్బతిన్నాయి. వరద ధాటికి ఏర్పడిన గుంతలు వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పలు చోట్ల మోకాళ్ల లోతు వరకు ఏర్పడి భయపెడుతున్నాయి. మరికొన్ని చోట్ల వరద కారణంగా కంకర తేలింది. వరద ప్రవాహానికి గ్రామీణ ప్రాంతాల్లో ని రోడ్లు కోతలకు గురికాగా పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. రాకపోకలు నిలిచి పోయిన గ్రామాలకు యుద్ద ప్రతిపాదికన మరమ్మతులు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశించినారు.

# కేంద్ర సర్కార్... రైతు ద్రోహి




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణలో యూరియా కొరత సృష్టించడాన్ని నిరసిస్తూ మంగళవారం పార్లమెంట్ ఆవరణలో ప్రియాంక గాంధీ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఎంపీలతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆందోళన చేపట్టారు. 'మా వాటా – మాకు ఇవ్వండి – తెలంగాణ రైతుల్ని కాపాడండి' అని రాసి ఉన్న ప్లకార్డు పట్టుకొని నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ తన అప్రజాస్వామిక విధానాలతో కేంద్ర సర్కార్ తెలంగాణలో యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తుందని తెలిపారు. తెలంగాణకు రావాల్సిన వాటాను కేటాయించకుండా రైతుల్లో అయోమయం సృష్టిస్తుందని తద్వారా రాష్ట్ర సర్కర్ ను బద్నాం చేసేందుకు కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. తాము తెలంగాణ రాష్ట్రానికి అదనంగా యూరియా ఇవ్వాలని కోరడం లేదని, కేటాయించిన వాటానే రిలీజ్ చేయాలని అడుగుతున్నట్టు చెప్పారు. తెలంగాణకు మొత్తం 8.30 లక్షల టన్నుల యూరియాను కేంద్రం కేటాయిస్తే కేవలం 5.32 లక్షల టన్నులు మాత్రమే రిలీజ్ చేసినట్టు చెప్పారు. ప్రతి నెలా రావాల్సిన వాటా కన్నా తక్కువగా యూరియా సరఫరా చేసి రాష్ట్రంలో కేంద్ర సర్కారు యూరియా కొరతను సృష్టించిందని అన్నారు. కేంద్ర సర్కారు కుట్ర పూరిత చర్యలతో తెలంగాణ రాష్ట్ర రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. జూన్ చివరి వారంలో కేంద్రమంత్రి నడ్డాను తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కలిసి జులైలోనే మొత్తం యూరియాను కేటాయించాలని కోరారని గుర్తు చేసారు. ఏనాడూ రైతుల పక్షాన నిల్చోని బీజేపీ రైతు ద్రోహి అని ఫైర్ అయ్యారు.

తెలంగాణకు కేటాయించిన యూరియాను తక్షణమే రిలీజ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు. రైతుల బాధలు రాష్ట్రంలోని బీజేపి మంత్రులు, ఎంపీలకు కనిపించడం లేదా అని ఎంపీ మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు వరకు యూరియా కోసం మకరద్వార్ ముందు ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.

# సాండ్ బజార్ ఏర్పాటుతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకెంతో ప్రయోజనం

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలో
### సాండ్ బజార్ లో ఇసుక లభ్యం
### స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ రూరల్, ఆగస్టు 19, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో సాండ్ బజార్ ను ఏర్పాటు చేసిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, టిజిఎండిసి అధికారులతో కలిసి రిబ్బన్ కట్ చేసిఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే



కడియం శ్రీహరి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సాండ్ బజార్ లో నాణ్యమైన ఇసుక ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాండ్ బజార్ లో అందుబాటులో ఉన్న నాణ్యమైన ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీజీఎండిసి



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాండ్ బజార్ లో వినియోగదారులకు సరిపడే విధంగా ఇసుక నిల్వలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఇసుక కోసం వచ్చే లబ్ధిదారులకు సిబ్బంది ఉదయం 6 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండాలన్నారు. సాండ్ బజార్ లో లభించే ఇసుకను తీసుకోవడానికి ఆన్లైన్లో బుక్ చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో బుక్ చేసుకోవడం రాని వారికి సిబ్బందినే ఆన్లైన్లో ఇసుక బుకింగ్ చేసి అందించాలన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నందున ఆయా గ్రామాలలో ఇసుక అవసరాలను గుర్తించి ఆయా గ్రామాల వద్దకే ఇసుకను తీసుకెళ్లడానికి ఉన్న మార్గాలను చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఎంతో సహకారం అందిస్తుందని అన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో 80 శాతం ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ అయిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే



ఇది అత్యధికమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు తక్కువ ధరలో లబ్ధిదారులకు ఇసుక అందించడమే లక్ష్యంగా సాండ్ బజార్ను ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ రేట్ లో సాండ్ బజార్ లో ఇసుక లభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాణ్యమైన ఇసుకను అందించే సాండ్ బజార్ ఏర్పాటుతో పేద ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఉనికిచర్ల వద్ద రాష్ట్ర ప్రభుత్వం టీజీఎండిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్లో నాణ్యమైన ఇసుక తక్కువ ధరలో అందుబాటులో ఉంటుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీజీఎండిసి అధికారులు మాట్లాడుతూ టీజీఎండిసి పోర్టల్ ద్వారా, లేదా మీసేవ కేంద్రాల ద్వారా, ఆన్లైన్లో ఇసుకను బుకింగ్ చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో టీజీఎండిసి నోడల్ అధికారి శ్రీనివాస్, పిడి హౌసింగ్ సిద్ధార్థ నాయక్, హనుమకొండ, కరీంనగర్, పెద్దపల్లి ప్రాజెక్ట్ అధికారులు విష్ణువర్ధన్, వినయ్, రాజు, స్థానిక తహసిల్దార్ సదానందం, అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## జామా మసీద్ నూతన కమిటీ పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

అక్రమంగా ఎన్నుకున్న మజీద్ కమిటీ ని రద్దు చేయాలని వినతి

తొర్రూరు ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక పట్టణ కేంద్రంలోజామా మస్జిద్ యందు గత 40 సంవత్సరాలుగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ ప్రకారం 2020లో ఎన్నికలు జరిగి ముహమ్మద్ అబ్దుల్ అలీమ్ అధ్యక్షునిగా ఎన్నుకోబడి కమిటీ ఏర్పాటైంది. ఆ కమిటీ కాలపరిమితి 2022లో ముగిసింది.సాంప్రదాయం ప్రకారం 2022లోనే కొత్త ఎన్నిక లు జరగవలసి ఉండగా, అధ్యక్షుడు ఎన్నికలు వాయిదా వేస్తూ గత 3 సంవత్సరాలుగా పదవిలో కొనసాగుతున్నారు. ఎన్నికలు జరప మని మేము ప్రశ్నించగా, ఆయన జిల్లా వక్ఫ్ బోర్డు అధికారి ద్వారా నోటీసులు పంపించి, మమ్మల్ని బెదిరింపులకు గురిచేస్తున్నారు. దీనివల్ల మేము ఎన్నో శారీరక మానసిక ఇబ్బందులు పడుతున్నా మని పేర్కొన్నారు.ఈనెల11-08-2025న మాజీ అధ్యక్షుడు అబ్దుల్ అలీమ్ స్థానిక ముస్లింలకు తెలియకుండా, ముగ్గురు వ్యక్తుల సమక్షంలో ఏకగ్రీవ ఎన్నికల పేరుతో కమిటీ ఏర్పాటు చేశామని పత్రికల్లో ప్రకటన ఇచ్చుకున్నారు. ఈ విషయాన్ని మేము శుక్రవారం మసీదులో ప్రశ్నించగా, ఆయన మమ్మల్ని దిక్కున్న చోట చెప్పుకోండి అని భయభ్రాంతులకు గురి చేశారని వారు తెలిపారు. ఈ అంశంలో ఒక వ్యక్తి నేను తలుచుకుంటే మిమ్మల్ని ఏదైనా చేస్తాను అని మాకు



నోటీసుల ద్వారా మరియు మస్జిద్ లో గొడవలు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.దీనిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఈ అంశంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి వచ్చే శుక్రవారం మస్జిద్ కి అధికారులను పంపించి ముస్లిం సోదరుల యొక్క అభిప్రాయం తెలుసుకొని ఎన్నికల నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ అంజుమ్ అబ్దుల్ రెహమాన్ ముహమ్మద్ సాబేర్ యాకుబ్ పాషా చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో కొండా సురేఖ జన్మదిన వేడుకలు

వరంగల్ లీగల్ ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ వరంగల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా బార్ అసోసియేషన్ హాల్ లో కేక్ కట్ చేసి స్వీట్లు ను పంచారు. ఈ కార్యక్రమం లో జిల్లా లీగల్ కన్వీనర్ కొక్కొండ రమేష్, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు నిమ్మని శేఖర్ రావు, ముదసిర్ అహ్మద్ కయ్యూం, దయాన్ శ్రీనివాసన్, కే. అంబరీష్ రావు, వెంకట రమణ, తో పాటు న్యాయవాదులు మహేందర్, కృష్ణ, రఘుపతీ, రమేష్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.




## వరదలో చిక్కుకున్న నలుగురిని ప్రాణాలతో కాపాడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

### చేపల వేటకు వెళ్ళరాదు... అప్రమత్తంగా ఉండాలి
### కుటుంబ సభ్యులకు అప్పగింత
### డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు,యస్ ఐ శ్రీకాంత్ రెడ్డి

తాడ్వాయి ఆగస్టు 19మేజర్ సూర్య : మండలంలోని కాల్వ పల్లి గ్రామంలో సోమవారం పశువులను మేపుటకు వెళ్ళినటు వంటి దుబారి రామయ్య,అలాగే చేపలు పట్టుటకు వెళ్ళినటువం టి పి.సాయికిరణ్,రాజబాబు,పి రాములు సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో వాగు ప్రవాహం పెరుగుతూ పోతుండ



గా గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఆందోళన చెంది.ఈక్రమంలో రామయ్య సోదరుడు స్థానిక డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబుకు చరవాణి ద్వారా సమాచారం అందించగా,సదరు తహసిల్దార్ కలెక్టర్ కు వివరించారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. రాత్రి 11 గంటలకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలకు సమాచారం అందించి తగు సూచనలు చేశారు.ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్ నేతృత్వం లో ఎన్డీఆర్ బృందం ఘటన స్థలానికి చేరుకొని,వాగు ప్రవాహం ఎక్కువ ఉండటం వల్ల తాడు సాహాయంతో వాగు దాటి మొదట పశువుల కాపరైనటువంటి రామయ్యను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.అంతటితో ఆగకుండా వాగు నుండి కిలో మీటర్ ముందుకు పోయి వెతుకుతూ ఉండగా చాపలు పట్టుటకు వెళ్లినటువంటి సాయికిరణ్, రాజాబాబు, రాములను గుర్తించి వారిని సురక్షితంగా వాగు దాటించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్



ఎఫ్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, ఏఎస్ఐ సుధీర్,సురేందర్,హెడ్ కానిస్టేబుల్ జగదీష్,చంద్ర, రమేష్,కానిస్టేబుల్ ఆనంద్, రమణమూర్తి,విశాల్ బృందం, ఎం పి ఓ శ్రీధర్, డి ఈ ఈ సదయ్య, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏ ఈ రాజా తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫర్టిలైజర్ షాప్, పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

డోర్నకల్ ఆగస్టు19: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల, ఫర్టిలైజర్ షాప్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న పిల్లలకి నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసుల ద్వారా తరగతుల నిర్వహించాల ని,ప్రతి సబ్జెక్టు వారీగా పిల్లలకు అర్ధమయ్యే విధంగా విద్యా బోధనలు అందించాలన్నారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకుఅందించాలని, పాఠశాల పరిసరాలు డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మరుగుదొడ్లు తదితర ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం నిత్యం సానిటేషన్ నిర్వహించాలని ఆదేశించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహించాలన్నారు,పిల్లల విద్యాసామర్ధ్యాలను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో యూరియా కృత్రిమ కొరత సృష్టించచద్దని,అధిక ధరలకు అమ్మ వద్దని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియాను అమ్మకాలు జరపాలని, రైతులకు అందుబాటు సమయాలలో సంబంధిత ఫర్టిలైజర్ షాపులను ప్రారంభించాలని, ఆన్లైన్ విధానం ద్వారా మాత్రమే రైతు యొక్క వివరాలు పాసుబుక్,ఆధార్ కార్డు ద్వారా అమ్మకాలు జరపాలని, దుకాణంలోని ఆన్లైన్ ఓపి ఎమ్మెస్, ఫిజికల్ గోడౌన్ నిలువలు కచ్చితంగా ఉండాలన్నారు. స్వయంగా రిజిస్టర్లను





పరిశీలించి ఖచ్చితమైన సమాచారం రైతులకు చేరవేయాలని ఆరోజు స్టాక్ వివరాలు రావలసిన స్టాక్ వివరాలు అన్ని రైతులకు విషయ సూచిక ద్వారా తెలియజేయ లని అన్నారు.నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, ప్రస్తుతం రైతులు వేసుకున్న పంటలకు అనుగుణంగా ఫర్టిలైజర్స్ మందుల వినియోగం పూర్తిగా తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.వానాకాలం సీజన్ లో విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని,నిత్యం ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు, మందుల స్టాక్ వివరాలు సిబ్బంది హాజరు వివరాలు ఆయన పరిశీలించారు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజన్ కు అనుగుణంగా వైద్య కార్యాచరణ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.జిల్లాలోని ప్రత్యేక అధికారులందరూ వారికి కేటాయించిన మండలాలలో వర్షాకాలం వరదల కారణంగా ఎలాంటి



ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకొని సిద్ధంగా ఉండాలని, ప్రతి ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ నిర్వహించి, యూరియా నిలువలను సరిచూసుకోవా లన్నారు. వసతి గృహాలు, పాఠశాలలు క్రమం తప్పకుండా సందర్శించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డోర్నకల్ తహసిల్దార్ ఇమ్మానియేల్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.



# యూరియా సరఫరా లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

రాయపర్తి,ఆగస్టు 19(మేజర్ న్యూస్ సూర్య): యూరియా సరఫరా లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను వ్యవసాయ అధికారులతో కలిసి కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణాల్లోని యూరియా, ఇతర ఎరువులు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్ ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా జగేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ సంఘం వారు వారి సొసైటీల ఎదుట ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటిస్తూ టోకెన్లు అందజేసి యూరియా పంపిణీ చేయాలన్నారు.ఈ సందర్భంగా రైతులకు స్వయంగా కలెక్టర్ సత్య శారద యూరియా బస్తాలను అందజేశారు.జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేటట్లు , యూరియా పక్క జిల్లాకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతు పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలన్నారు. యూరియా బస్తాలను పక్కదారి పట్టించి కృత్తిమ కొరత సృష్టిస్తూ వ్యక్తులచే అమ్మిస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులు అనునిత్యం పర్యవేక్షింస్తూ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో యూరియా కొరత లేదని తగినంతగా అందుబాటులో ఉందని, అవసరం మేరకు ప్రతి రైతుకు యూరియా





అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రైవేట్ షాపుల వద్ద అధికారుల ఉండి యూరియా పంపిణీ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్సిడీ యూరియా ఎక్కడ పక్కదోవ పట్టకుండా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు.యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులకు నానో యూరియా చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా ధర తక్కువ ఉండడంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో




నిర్వహిస్తున్న కిశోర రక్ష ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఇంటర్మీడియట్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్న విద్యార్థులచే కలెక్టర్ రక్త పరీక్షలు చేయించారు.రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసరాలు, వంట గదులు, నిలువ చేసే ఆహార పదార్థాలు, కూరగాయలు పళ్ళను పరిశీలించారు. తాజా నాణ్యమైన కూరగాయలు పళ్లు నిత్యము అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణతో పాటు వంట గదులు కచ్చితంగా శుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతిరోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, గృహ నిర్మాణాల శాఖ పిడి గణపతి శ్రీనివాస్,తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,మండల వ్యవసాయ అధికారి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ధర్మసాగర్ రూరల్, ఆగస్టు 19, మేజర్ న్యూస్ సూర్య: సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసేవల నిమిత్తం ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది వస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జ్వరాల కేసుల నమోదు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ఏయే వ్యాధులకు సంబంధించిన రిపోర్టులను ఏ విధంగా తెప్పించు కుంటున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి కావాల్సిన మందుల ఇండెంట్ ను సంబంధిత పోర్టల్ లో ఏ విధంగా నమోదు చేస్తున్నారని కలెక్టర్ పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వను పరిశీలించారు. అదేవిధంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు ఎంతమందికి వైద్య పరీక్షలు నిర్వహించారని, హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారని వైద్యాధికారిని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. టీవీ ముక్త్



భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 820 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, ఇందులో 84 మందికి ఎక్స్రే పరీక్షలు నిర్వహించామని వైద్యాధికారి డాక్టర్ అరుణ దేవి కలెక్టర్ కు తెలిపారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హై రిస్క్ గ్రూపుల వారికి స్క్రీనింగ్ పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక మేరకు ఎక్కువ సంఖ్యలో స్క్రీనింగ్ పరీక్షలు చేయాలన్నారు. గ్రామాలలో జ్వర సర్వే ను నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీశ్వర్ ప్రసాద్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.







### సీఎంఆర్ ను నిర్ణీత సమయంలో

# డెలివరీ చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 19 ,మేజర్ న్యూస్ సూర్య: సీఎంఆర్ ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని లేనిచో చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మంగళవారంఖరీఫ్, రబీ 2024-25 సీఎంఆర్ డెలివరీ, రాబోవు ఖరీఫ్ 2025-26 సంసిద్ధత తదితర అంశాల పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబందిత జిల్లా అధికారులు, రైస్ మిల్లర్ల తో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యాలను అనుగుణంగా రైస్ మిల్లర్లు సీఎంఆర్ను నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలన్నారు.లేనిచో చర్యలు తప్పవన్నారు.ఖరీఫ్ (వానాకాలం) 2024-25 సీసన్ కు సంబంధించి 18,055 మెట్రిక్ టన్నులు ఇంకా డెలి వరీ చేయాల్సి ఉందని, అలాగే రబీ (యాసంగి) 2024-25 సీసన్ కు సంబందించి 80,095 మెట్రిక్ టన్నులు డెలివరీ చేయాల్సి ఉందన్నారు.రైస్ మిల్లర్ యజమానులు, సివిల్ సప్లై అధికారులు సమన్వయము గా పని చేసి టార్గెట్ పూర్తీ చేయాలనీ ఆదేశించారు. అనంతరం రాబోవు ఖరీఫ్ 2025-26 సంసిద్దత పై సమీక్షిస్తూ వరి ధాన్యం కొనుగోళ్ల అంచనాలకు తగినట్లుగా అన్ని ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలని, సరిపడా గోనె సంచులు , తేమ కొలిచే యంత్రాలు, టార్పలిన్లు, తదితరాలు డిమాండుకు తగినంతగా సమకూర్చుకోవాలని అధికారులను కోరారు. ధాన్యం అంచనాలకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి సిద్దంగా ఉండాలని అధికారులకు సూచించారు. సమావేశం లో ఆర్డీవోలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ఎరువుల కోసం రైతులకు ఇబ్బందులు రానీయవద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ధర్మసాగర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ గోదాం, మన గ్రోమోర్ కేంద్రం వద్ద ఎరువులు,పురుగు మందులు,విత్తనాల విక్రయ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ధర్మసాగర్ రూరల్, ఆగస్టు 19, మేజర్ న్యూస్ సూర్య : వ్యవసాయ సాగులో



కావాల్సిన విత్తనాలు, యూరియా సహా ఇతర ఎరువులు, పురుగు మందుల కోసం పిఏసిఎస్, గ్రోమోర్ కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులు, నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువులు పురుగు మందులు విత్తనాల గోదాం, మన గ్రోమోర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం వద్ద యూరియా, ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ ప్రక్రియను కలెక్టర్ దాదాపు నలభై నిమిషాల పాటు అక్కడే ఉండి పరిశీలించారు. పలు ఆధారాలతో యూరియాతోపాటు ఇతర ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కోసం వచ్చిన రైతుల వివరాలను బయోమెట్రిక్ విధానంలో నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. పిఏసిఎస్, మన గ్రోమోర్ కేంద్రాలలో సరిపోను యూరియా సహా ఇతర ఎరువుల నిల్వలు ఉన్నాయా లేదా అని అధికారులు, నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బయోమెట్రిక్ విధానంలో రైతుల వివరాలను త్వరగా నమోదు చేసి రైతులకు కావలసిన యూరియా సహా ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అందించాలన్నారు. బయోమెట్రిక్ సిగ్నల్స్ లేవనే కారణంగా రైతులకు ఇబ్బందులు రానీయవద్దని, బయోమెట్రిక్ సిగ్నల్స్ బాగుండే విధంగా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. యూరియా



సరఫరా సక్రమంగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. యూరియా కొరత రానీయకుండా వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులు కలెక్టర్ తో మాట్లాడారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తహసిల్దార్ సదానందం, మండల వ్యవసాయ అధికారి రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వేముల రమేష్ కు గవర్నర్ చే పిహెచ్డి ప్రధానం

వరంగల్ లీగల్ ఆగస్టు 19: మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాకు చెందిన న్యాయవాది, కాంగ్రెస్ లీగల్ సెల్ అధికార ప్రతినిధి వేముల రమేష్ కు ఉస్మానియా యూనివర్సిటీ 84 వ స్నాతకోత్సవం సందర్భంగా పీహెచ్డీ పట్టాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,చీఫ్ గెస్ట్ ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్, యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ప్రధానం చేసినట్టు వేముల రమేష్ మంగళవారం తెలిపారు.పీహెచ్డీ డాక్టర్ రేటుకు సహకరించిన గైడ్ డ్డాక్టర్ జి శ్రీనివాసరావు, సహకరించిన కుటుంబ సభ్యులకు వేముల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి పరామర్శ



తొర్రురు ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని 16వ వార్డులో గుర్రాల మధుకర్ రెడ్డి కుమారుడు సాయి నవనిత్ రెడ్డి ఇటీవల మరణించగా మంగళవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆమె ప్రఘాడసానుభూతి ని తెలిపారు.అనంతరం తొర్రురు పట్టణంలోని 2 వ వార్డులో సీతమ్మ ఇటీవల మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నియోజకవర్గ ప్రజలకు ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా అధైర్య పడవద్దు అని తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, పట్టణ సీనియర్ నాయకులు, మండల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# భవనానికి మరమత్తులు చేపట్టండి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### బల్దియా ప్రధాన కార్యాలయం లో క్షేత్ర స్థాయి పరిశీలనలు

వరంగల్ టౌన్, ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల కురిసిన వర్షాలకు బల్దియా ప్రధాన కార్యాలయం లో పెచ్చులుడిన ప్రమాదకరం గా ఉన్న వివిధ విభాగాల్లోని పైకప్పు (సీలింగ్) లకు వెంటనే మరమత్తులు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ పురాతన భవనం తో పాటు మేయర్ ఛాంబర్ పై భాగంలో గల పై అంతస్తు ను కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి భవన స్థితి గతులను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల





కురిసిన వర్షాలకు హెల్త్ విభాగం లోని ఛాంబర్ లో పై కప్పు లో నీరు చేరి సీలింగ్ కూలి కంప్యూటర్ పైన పడిన నేపథ్యం లో అప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించి మాట్లాడుతూ ఉద్యోగుల భద్రత అతి ముఖ్యం అని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. కూలిన సీలింగ్ తో పాటు ప్రమాదకర స్థితి లో ఉన్న సీలింగ్ లకు మరమత్తులు చేయించాలని ఆదేశించారు. హెల్త్ విభాగం తో పాటు ,బర్త్ , డెత్ విభాగాలలో మరమత్తులు పూర్తయ్యే వరకు ఇట్టి విభాగాలను తాత్కాలికం గా మేయర్ ఛాంబర్ ఉన్న మొదటి అంతస్తులోకి తరలించాలని, పురాతన భవనం లో ప్రమాదకర స్థితి లో ఉన్న ఇతర విభాగాలను గుర్తించి వాటికి కూడా మరమత్తులు చేపట్టాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జ్ ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ పర్యవేక్షకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఉచిత కుట్టు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

## న్యాయ సేవ సంస్థ కార్యదర్శి క్షమ దేశ్ పాండే

వరంగల్ లీగల్:19 ఆగస్టు:మేజర్ న్యూస్ (సూర్య) మహిళలు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి క్షమ దేశ్ పాండే అన్నారు. మహిళలకు కుట్టు శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని హనుమకొండ జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే అన్నారు. హనుమకొండ ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హసన్పర్తి, బైరాన్ పల్లి లోని నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి క్షేమ దేశ్ పాండే మాట్లాడుతూ మహిళలకు అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని కానీ ప్రోత్సహించే వారు మాత్రం లేరని, వారి అభివృద్ధికి ఎదుగుదలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఉండాలంటే మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాల్సిన అవసరం ఉందని దానికి తగినట్లుగా తగిన శిక్షణ కల్పించడం ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థల బాధ్యత అని సూచించారు. ఈ కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం




యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ నైపుణ్య శిక్షణల ద్వారా మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించడమే కాకుండా ఆత్మగౌరవం, సమాజాభివృద్ధికి తోడ్పడేలా ఉంటారన్నారు. అనంతరం కాకతీయ పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితారెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మహిళా సాధికారత సాధించడానికి మహిళలకు ఉపాధి ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ ,ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ అజయ్ కుమార్, కోఆర్డినేటర్ కె రవి, ఇసంపల్లి సుదర్శన్ , ఏ హెచ్ టి యు పోలీస్ విభాగం నుండి ఎస్ఐ సుధాకర్ ,ఏఎస్ఐ భాగ్యలక్ష్మి, కానిస్టేబుల్ రామారావు, రుద్రమదేవి మహిళా మండలి ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలు తప్పడం లేదు



పర్వతగిరి (ఆగస్టు 19) సూర్య న్యూస్ : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని విధాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా రైతులను మాత్రం తీవ్రంగా కష్ట పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పర్వతగిరి మండలంలో యూరియా కోసం రైతులు ఎదుర్కొంటున్న కష్టాలపై ఆయన మాట్లాడారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క రైతు కూడా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా చూసుకున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ రైతులు యూరియా కోసం పడిగాపులు గాయాల్సిన పని లేకుండా నాట్ల సమయంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుకు యూరియా అందుబాటులో ఉంచేదని గుర్తు చేశారు. పదేళ్లలో ఏ ఒక్కరోజు యూరియా కొరత లేని విధంగా ఉంటే ఇప్పుడెందుకు ఇలా యూరియా కోసం రైతులు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. ఆయన అన్నారు. రైతులను అన్ని విధాల



ఆదుకుంటున్నామని గొప్పలు చెప్పుకుంటున్నరని అన్నారు.



## తెలంగాణ, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై గల టేకులగూడెం వంతెన మూసివేత

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డాక్టర్ శబరీష్.పి సూచన



ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 19 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లాలోని గోదావరి నది పరివాహక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి సూచించారు. మంగళవారము జిల్లా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ములుగు జిల్లా ఎగువ భాగం నుండి గోదావరి నదికి వరద ఉధృతి పెరిగినందున తెలంగాణ మరియు చత్తీస్ ఘడ్ రాష్ట్రాలను అనుసంధానించే జాతీయ రహదారి 163 పై పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులగూడెం శివారులో గల రేగుమాగు వాగు పొంగి టేకులగూడెం వంతెన మీదుగా వరద నీరు ప్రవహిస్తున్నందున, వరద ఉధృతి తగ్గేవరకు ఇట్టి వంతనపై ప్రయాణాలను నిషేధిస్తున్నామని, వంతెన ముఖ ద్వారం వద్ద బారికేడ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. సరిహద్దు గ్రామాల ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే పోలీసు వారి సహాయం తీసుకోవాలని సూచించారు. ఇరు రాష్ట్రాల ప్రజలు ఒకవేళ ప్రయాణం చేయాల్సి వస్తే భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మీదుగా ప్రయాణం చేయాలని సూచించారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి డాక్టర్ మధురిమ



టేకుమట్ల ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య : విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని డాక్టర్ మధురిమ అన్నారు. మంగళవారం వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి ఆదేశానుసారం టేకుమట్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉచిత మెడికల్ క్యాంపును డాక్టర్ మధురిమ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి విద్యార్థిని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం తప్పనిసరి అని డాక్టర్ మధురిమ సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ స్వప్న, హెల్త్ సూపర్వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, సునీత, కేజీబీవీ ఏఎన్ఎం రజిత పాఠశాల ఉపాధ్యాయులు, పి ఈ టి అనిత, మమత,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరిక



కాటారం, ఆగస్టు 19, మేజర్ సూర్య న్యూస్: ప్రధాని మోడీ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపిలో చేరుతున్నారని బిజెపి నాయకులు చల్ల నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నారాయణరెడ్డి నివాసంలో పలువురికి కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహా ముత్తారం మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన కొంతమంది కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి కార్యకర్తలు పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 66 మోసా పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మంథని ప్రాంత మంత్రి హైదరాబాద్ కి పరిమితమయ్యారని ఆరోపించారు. గ్రామస్థాయి నుండి బిజెపి బలోపేతం అవుతుందని, రాబోయే స్థానిక ఎన్నికలలో అత్యధిక స్థానాలు విజయం సాధిస్తుందని తెలిపారు. బిజెపి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగే రంజిత్, మండల ఇన్చార్జి సంపత్, మాజీ సర్పంచ్ రాజ్, డాక్టర్ రఫీ, దుర్గం తిరుపతి, బండం మల్లారెడ్డి, శ్రీశైలం యాదవ్, బొంతల రవి, చీరల బాపురెడ్డి, గోగు రాజేష్, కిషోర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగపురం ఇందిరా



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 19,మేజర్ న్యూస్(సూర్య):దేవాదాయ,అటవీశాఖ మంత్రి కొండ సురేఖ జన్మదినం సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరా మంగళవారం మంత్రికి పూలబొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ 30 ఏళ్లకు పైగా రాజకీయ ప్రస్థానంతో ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలు, అవమానాలు ఎదుర్కొంటు నమ్ముకున్న సిద్ధాంతం కోసం, నాయకుని కోసం పదవులను సైతం లెక్కచేయని నైజం మంత్రిసురేఖదని అన్నారు. ప్రజల కష్టాలు, నష్టాలు తెలిసిన వ్యక్తి, ఒక బీసీ బిడ్డగా , సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితురాలైన ఆమే ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఇందిరా కోరారు.



## భూభారతి దరకాస్తులను త్వరగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



హనుమకొండ, ఆగస్టు ,19, మేజర్ న్యూస్ సూర్య : భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల రికార్డులను తనిఖీ చేశారు. మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల వారీగా నిర్వహించిన సదస్సుల లో భూ సమస్యల కోసం వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై తహసీల్దార్, ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను గ్రామాల వారిగా త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ సదానందం, నాయబ్ తహసిల్దార్ సంతోష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలసిన క్రైమ్స్ డీసీపీ



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 19, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ విభాగం నూతన డిసిపి గా పదవి బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్ మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. కమిషనరేట్ పరిధిలో చోరీలను నియంత్రించడంతో పాటు పెండింగ్ కేసుల్లో పట్టుకొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ నూతన డీసీపీకి పలు సూచనలు చేశారు.

# ఎరువుల విక్రయాలను సక్రమంగా నిర్వహించాలి

**ఎరువుల పట్ల రైతులు ఆందోళన చెందరాదు**

**రైతులకు కావలసిన యూరియా మండలంలో అందుబాటులో ఉంది**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

నర్మెట , ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య: ఎరువుల పట్ల రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు కావలసిన యూరియా మండలంలో అందుబాటులో ఉందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. మంగళవారం నర్మెట్ట మండల కేంద్రంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అంబిక సోనీ, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ కరుణా కర్లతో తనిఖీ చేశారు. మండలంలోని పిఎసిఎస్, ఆగ్రోస్, ఓ పి సీఎంఎస్ కేంద్రాలను సందర్శించారు. విక్రయ దారులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. స్టాకు నమోదును అధికారులతో కలిసి పరిశీలించారు. ఎరువుల రైతులతో మాట్లాడారు. ఎరువుల గురించి ఆందోళన చెందరాదని సమృద్ధిగా నిలువలు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి రైతుకు ఒకటి, లేదా రెండు బస్తాలు అవసరాలను బట్టి కొనుగోలు చేయాలన్నారు. యూరియాను కొనుగోలు చేసేటప్పుడు రైతులు భూమి వివరాలు ఆధార్ కార్డును పరిశీలించి ఇవ్వవల సిందిగా వ్యాపారస్తులకు సూచించారు. యూరియా అందుబాటులో ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా రెండు రోజులకోసారి వస్తుందని ఒకటి రెండు బస్తాల తర్వాత వారి విస్తీర్ణాన్ని బట్టి మళ్ళీ తీసుకోవచ్చు అని కలెక్టర్ రైతులకు తెలిపారు. మండలంలో ఇప్పటి వరకు 850 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. తదనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యఆరోగ్య



కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నిర్వాహణ తీరును పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, మందుల నిల్వ రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడుతూ కాన్పుల ప్రగతిని అడిగి తెలుసుకుంటూ సాధారణ ప్రసవాల పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రగతి సాధించాలన్నారు.స్టోర్ రూమును సందర్శించి నిల్వ ఉన్న మందులను పరిశీలించారు. వైద్యులు అందుబాటులో ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోనీ, మండల వ్యవసాయ శాఖ అధికారి కరుణాకర్, డాక్టర్లు ,వైద్య సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# బాధితుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య: ఐనవోలు మండల పరిధి లోని రాంనగర్ గ్రామానికి చెందిన గాదె బాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, కాయిత వెంకన్న అనారోగ్యంతో బాధపడుతున్నందున విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు వారి నివా సాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించి





ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం పున్నెల్ గ్రామానికి చెందిన కటకం ఈశ్వరయ్య, గుడికందుల పరుశ రాములు అనారోగ్యంతో మరణించగా వారి గృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఎమ్మెల్యే నాగరాజు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలి




### ఈ నెల 24న హనుమకొండ లో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయండి

### వర్ధన్నపేట పట్టణ, కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించిన వేదిక నాయకులు

వర్ధన్నపేట ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య: మధ్య భారతంలో ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజ్ డిమాండ్ చేశారు. ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన హనుమకొండ లోని అంబేద్కర్ భవన్లో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని వేదిక భాగస్వామ్య పక్షాల నాయకులు మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఈ సభకు పౌర హక్కుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, హనుమకొండ ఎమ్మెల్యే న్యాయని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దాస్య వినయ భాస్కర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు జేవి చలపతిరావు, ప్రొఫెసర్ హర గోపాల్, డి నరసింహారెడ్డి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణరావు, తదితరులు హాజరై మాట్లాడుతారని తెలియజేశారు.

అనంతరం సిపిఐ జిల్లా నాయకులు ఆరెల్లి రవి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు చిర్ర సూరి, అంబేద్కర్ సంఘం నాయకులు జన్ను నరసయ్య కాంగ్రెస్ జిల్లా నాయకులు, జాతీయ అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, పిడిఎం జిల్లా అధ్యక్షులు గుడికందుల క్రాంతి, సి ఎల్ సి జిల్లా నాయకులు కాంపల్లి ప్రవీణ్ లు మాట్లాడుతూ మధ్య భారతంలో అమలు చేస్తున్న ఆపరేషన్, కగార్ ను ఆపివేయాలని 1996 పీసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం ను అమలు చేయాలని మావోయిస్టులు ఆదివాసులపై జరుగుతున్న హత్యాకాండను ఆపివేయాలని బస్టర్ లో ఏర్పాటు చేసిన సాయుధ పోలీస్ క్యాంపులను ఎత్తివేయాలని ఉద్యమకారుల, ఆదివాసుల జీవించే హక్కును రక్షించాలని కేంద్రం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులతో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ , ఎమ్మార్పీఎస్ నాయకులు వీరెల్లి శ్రీనివాస్, ప్రజా పార్టీ రాష్ట్ర నాయకులు రాజన్ బాబు, మల్లెపాక చంద్రమౌళి, గడ్డం విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ పి.ఎచ్.సి ముందు ఆశాల ధర్నా




### తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

గీసుగొండ ఆగస్ట 19 మేజర్ న్యూస్ (సూర్య): తమన్యాయమైన డిమాండ్లను పరిష్కరిచాలని కోరుతూ మంగళవారం ఆశా వర్కర్లు గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఆశాలు మాట్లాడుతూ తమ సమస్యలను ప్రభుత్వం ఇంత వరకు పరిష్క రించడం లేదన్నారు.గత కొన్ని రోజులుగా న్యాయ పోరాటాలు చేస్తున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవటం లేదన్నారు.పని భారం అధికంగా పెంచుతున్నప్పటికీ జీతాల విషయంలో తగిన న్యాయం చేయటం లేదన్నారు.తమను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు వజ్ర,ఉపాధ్యక్షురాలు ఎం.పద్మ, మండల కార్యదర్శి,జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ రాణి,స్వప్న,వాణి, స్రవంతి ,వనమాల, వనిత,మమత,రాధిక తదితరులు పాల్గొన్నారు.



### లబ్ధిదారుల కుటుంబానికి చెక్కుల పంపిణీ



పర్వతగిరి (ఆగస్టు 19 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలో, కల్లెడ గ్రామంలో గల లబ్ధిదారులకు వారి ఇంటి వద్దకే వెళ్లి చెక్కును వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ పంపిణీ చేశారు. ఈ ప్రజా ప్రభుత్వం మా నాయకుడు శాసనసభ్యుడు కే.ఆర్ నాగరాజు నాయకత్వంలో విద్యా, వైద్య కోసం పెద్దపెట వేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మండలంలోని అనేకమంది పేదరికంతో ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకునే స్తోమత లేక అనేక రకాలుగా ప్రైవేటు హాస్పిటల్ తిరిగి అప్పుల పాలవుతున్న పేదలకు నేనున్నానంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరయ్యే విధంగా ముందు వరుసలో ఉండి పనిచేస్తున్నాడని తెలిపారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజల దగ్గరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని దళారీ వ్యవస్థ లేకుండా మా నాయకులు, గాని మా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాని, ఎవరైతే అర్హులు ఐ ఉంటారో వారికి ప్రజా ప్రభుత్వం వచ్చే సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సైనికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పట్టణ గ్రామ పార్టీ అధ్యక్షులు కుసం రామచందర్, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురు కోళ్ల రమేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎస్సీ నాయకులు సైదులు, జిల్లా కుమార్, బీసీ నాయకులు రమేష్, రాములు, శ్రీనివాస్, శంకర్, కాంగ్రెస్ పార్టీ,ఇతర కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



పర్వతగిరి( ఆగస్టు 19 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలం లోని ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ నుండి బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక భూక్యతండకు చెందిన భూక్య భాస్కర్ తో 25 మంది కార్యకర్తలు జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు ఆధ్వర్యంలో చేరినారు.ఈ కార్యక్రమంలో మండల బిసి సెల్ అధ్యక్షుడు బందెల వెంకన్న యాదవ్ ఇస్లావతండా గ్రామ పార్టీ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి డెవలప్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకటేశ్వర్లు పర్వతగిరి టౌన్ అధ్యక్షులు రామచంద్రు శ్రీశైలం కొమురయ్య స్వామి సంతు రవి వెంకటేశ్వర్లు శివ అనిల్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పాత పింఛన్ పునరుద్ధరించాలి




### పీఆర్టీయూ మండల అధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 19,మేజర్ న్యూస్(సూర్య): పీఆర్టియూ ఆధ్వర్యం లో సెప్టెంబర్ 1న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో నిర్వహించ తలపెట్టిన మహాధర్నా వాల్ పోస్టర్ ను జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట పీఆర్టియూ మండలాధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అజెండాలో సిపిఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని, ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వంగ రఘు, ఎంఈఓ జి. కొమురయ్య, జి హెచ్ ఎం మిసరగండ్ల సంపత్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె. ప్రకాశం,ఏ. భాస్కర్ రెడ్డి,వి.మురళి, పి. వెంకటేశ్వర్లు,వై. రాగమణి,శైలజ, వంచ చంద్రశేఖర్ రెడ్డి,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్పూర్-వెంకటేశ్వర్లపల్లి రోడ్లపై మహిళల వినూత్న నిరసన

కొత్తపల్లిగోరి (రేగొండ), ఆగస్టు 19, మేజర్ న్యూస్ (సూర్య) : కొత్తపల్లిగోరి మండలంలోని సుల్తాన్పూర్-వెంకటేశ్వర్లపల్లి ప్రధాన రహదారి, అలాగే వెంకటేశ్వర్ల పల్లి సూరవాడ-జెండాకుంట రోడ్లు బురద, గుంతలతో నిండినందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం స్థానిక మహిళలు రోడ్లపై నిలిచిన నీళ్లలో నాట్లు నాటి వినూత్న నిరసన చేపట్టారు. వర్షం లేకపోయినా రోడ్ల పరిస్థితి ప్రయాణానికి నరకయాతన గా మారిపోయిందని, అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా చేరలేని పరిస్థితి నెలకొంటుదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే పంట పొలాలు కాదు, రోడ్లే వరి చెరువుల్లా మారుతున్నాయని స్థానికులు వాపోయారు. ఆర్ అండ్ బీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రహదారులను మరమ్మతులు చేసి, కనీస వసతులు కల్పించాలని గ్రామస్తులు కోరారు.





## ఆదివాసీల హననానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

### 24 న వర జరిగే వరంగల్ సభను జయప్రదం చేయండి

### ఆదివాసీ హక్కుల పోరాట వేదిక కో కన్వీనర్ ఐతు బాపు

మల్హర్, ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య : ఆదివాసీలపై జరుగుతున్న దాడులను, అన్యాయాలను, హక్కుల కాలరాచివేతను ప్రతి ఒక్కరూ ఖండించి వారిపై జరుగుతున్న హననానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఉమ్మడి కరీంనగర్ ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేదిక కో కన్వీనర్ ఐతు బాపు పిలుపునిచ్చారు. ఆదివాసీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలనే డిమాండ్ తో ఈ నెల 24 న వరంగల్ లోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని మంగళవారం మండలంలోని కొయ్యూరు లో ప్రజా సంఘాల, కుల సంఘాలు, ఆదివాసీలతో కలిసి బహిరంగ సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. మధ్య భారతంలో ఏడు నెలలుగా మావోయిస్టుల ఏరివేతలో భాగంగా అమాయకులైన ఆదివాసులను ఎన్కౌంటర్ల పేరిట హత్యలు చేసి వారిని మావోయిస్టులుగా ముద్రవేయడం వల్ల వారికి జీవించే హక్కుకుకు భంగం కలుగుతుందన్నారు. దండకారణ్యంలో కోట్ల విలువ చేసే ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకే కేంద్రం ఆపరేషన్ కగార్ పేరిట దమణకాండను సృష్టిస్తుందని ఆరోపించారు. దేశంలో మొత్తం 461 ఆదివాసి తెగలు ఉండగా, అందులో 92 తెగలు అడవిపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని, వారి జీవన హక్కులను కేంద్రం ధ్వంసం చేస్తుందన్నారు. తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేసి శాంతిచర్చలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాఫ్రంట్ జిల్లా కార్యదర్శి దుబాసి పార్వతి, యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గుంటి బాపు, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం లక్ష్మయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు అక్కినవేని సమ్మయ్య, ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులు గొట్టం ఎల్లయ్య, సుంక వెంకటి, బీస్కుల లచ్చన్న, సేద మల్లేష్, అరవింద్, లక్ష్మి చెలియా, అరవెండి మల్లక్క, కోట సమ్మయ్య, అరవెండి విమల తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారు

### ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 19 (మేజర్ న్యూస్): గత వారం రోజులుగా ఏకదాటిగా కురుస్తున్నభారీ వర్షాల నేపథ్యంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 17 జిల్లాల పరిధిలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కడ విద్యుత్ అంతరాయాలు లేవని వివరించారు. మంగళవారం ఆయన ములుగు డివిజన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని, విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు. ఇంటర్ లింకింగ్ లైన్ పనులు పూర్తి చేయాలనీ ఆదేశించారు. కన్నాయిగూడెం వరకు ఇంటర్ లింకింగ్ పనులు విస్తరించాలని ఆదేశించారు. మెన్, మెటీరియల్ తో సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, ఎక్కడా సమస్య తలెత్తిన వెంటనే వెళ్లి పునరుద్ధరణ పనులు చేపట్టేటట్లు బ్రేక్ డౌన్ టీం లు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. కొత్తగా నిర్మిస్తున్న 33/11 కెవి సబ్ స్టేషన్లు త్వరగా పూర్తి చేయాలనీ అన్నారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పనిచేస్తున్నారని తెలిపారు . ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న వెంటనే టీజీ ఎంపీడీసీఎల్ టోల్ ఫ్రీ నొ.1912 ద్వారా తెలియచేయగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపెరింటెండింగ్ ఇంజనీర్ మల్హారు నాయక్, ములుగు డిఈ పి.నాగేశ్వర రావు, డిఈ ఎమ్మార్పీ అండ్ సి సదానందం, ఏడిఈ కంస్ట్రక్షన్ సందీప్, విద్యుత్ శాఖ ఏఈలు తదితరులు పాల్గొన్నారు .



# గీసుగొండలో ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు





**ఆర్.సి.సి కాన్సెపట్స్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన**

**వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం**

**పలుచోట్ల పండ్లు పంపిణీ చేసిన కొండా అభిమానులు**

**రక్తదాన శిబిరంలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు - రడం భరత్**

గీసుగొండ ఆగస్ట్ 19 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు గీసుగొండలో కొండా అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్ సమక్షంలో ఊకల్ లోని ఎస్ ఎస్ గార్డెన్ లో ఆర్సీసీ కాన్సెప్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలో భారీ కేక్ కట్ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కొండా అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గీసుగొండ మండలకేంద్రంలో మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు.వీరగోని రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్,అన్నదానం ఏర్పాటు చేశారు.అనంతరం జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్,రడం భరత్ మాట్లాడుతూ పేదల కష్టాల్లో పాలుపంచుకుంటూ నిత్యం అందరికి అందుబాటులో ఉంటూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి కొండా సురేఖ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తమ సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు వారు తెలిపారు.ఆర్సీసీ కాన్సెప్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి విశిష్ట స్పందన లభించిందని,120 యూనిట్ల రక్తాన్ని యువత అందివ్వడం అభినందనీయమని రడం భరత్ తెలిపారు.కార్యక్రమంలో ఎం.జీ.ఎం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎల్ రాంబాబు,మాజీ ఎంపీపీ బొమ్మల కట్టయ్య,మాజీ ఎంపీటీసీలు వీరారావు,బిక్షపతి,బానోత్ శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ లు కోల కుమార స్వామి,గాజర్ల గోపి,దౌడు బాబు,బోనాల అశోక్,రాజబోయిన బిక్షపతి,బదావత్ రవి,సొసైటీ డైరెక్టర్ భుక్య నిమ్మా, యువ నాయకులు బానోత్ రాఘవేంద్ర, రౌతు యుగంధర్,గాజర్ల రవి,సింగరి రాజు,పేర్ల శ్రవణ్,ఆర్.సి.సి ఫౌండర్ రేవంత్ రాథోడ్,మంద అనిల్, బోడ హరి నాయక్, బదావత్ బాలోజీ,బదావత్ కృష్ణ,బానోత్ విజయ్,వాంకుడోత్ రాజు, గుర్రం దిలీప్ పాల్గొన్నారు.



## 40వ డివిజన్ లో ఘనంగా మంత్రి సురేఖ జన్మదిన వేడుకలు

వరంగల్ ఆగస్ట్ 19 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు 40వ డివిజన్ లో జిల్లా కాంగ్రెస్ నాయకులు గడ్డం యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటుపడుతూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండే కొండా సురేఖ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాస్కర్,పసునూరి రాజు,లింగాల బాబు,పెద్ద మల్లేశం,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గొత్తి కోయలకు పండ్లు,చెప్పులు పంపిణీ



తాడ్వాయి ఆగస్టు 19మేజర్ సూర్య : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ వట్టపెల్లి అనిల్ రెడ్డి మండ్యాలతోగు, కొండపర్తి గుంపు గొత్తికోయ చిన్నారులకు చెప్పులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని గొత్తి కోయలకు 60 మంది చిన్నారులకు పండ్లు,చెప్పులు అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయకులు నిమ్మల బాలరాజు, ఎనగంటి సంజయ్,పంది రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

మహాదేవపూర్ ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ లో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ యూనియన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య ఆస్పత్రిలో కెమెరా సృష్టికర్త ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు మేకల రాజేష్ , ప్రధాన కార్యదర్శి పెండ్యాల పెద్ద నరసింహస్వామి, కోశాధికారి పెండ్యాల చిన్న నరసింహస్వామి, ఉపాధ్యక్షుడు కావేరి సంతోష్ ,గౌరవ అధ్యక్షులు బుర్ర లింగయ్య గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సమ్మయ్య, జయంత్ , యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## రేగొండ నూతన ఎస్ఐగా రాజేష్ బాధ్యతలు



రేగొండ, ఆగస్టు 19, మేజర్ న్యూస్ (సూర్య): భూపాలపల్లి జిల్లా రేగొండ మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్గా కే. రాజేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో టాస్క్ఫోర్స్ ఎస్సైగా పనిచేసిన కే. రాజేష్, భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు రేగొండకు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇప్పటివరకు ఎస్సైగా విధులు నిర్వర్తించిన ఎన్. సందీప్కుమార్ భూపాలపల్లి వీఆర్ విభాగానికి బదిలీ అయ్యారు. ప్రజల సమస్యల పరిష్కారం, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా నూతన ఎస్ఐ రాజేష్ తెలిపారు.

# ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకం గా తీర్చగలిగేది ఫోటోగ్రఫీ




రాయపర్తి, ఆగస్టు 19(మేజర్ న్యూస్ సూర్య):గత జ్ఞాపకాలను పదికాలాల పాటు కళ్ల ముందు మధురమైన జ్ఞాపకం ఫోటో అని ఫోటోగ్రాఫర్స్ మండల అధ్యక్షుడు పోగులకొండ అశోక్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో 186వ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షులు పోగులకొండ అశోక్ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జ్ఞాపకాలు తీయటి అనుభూతులు మధుర ఘట్టాలు వెలకట్టలేని దృశ్యాలను 10 కాలాలపాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేదే ఫోటో అని అన్నారు. ఒక ఫోటో జ్ఞాపకం తరాలు మారిన ఫోటో అనేది శాశ్వతంగా ఉంటుందని అన్నారు. కానీ ప్రస్తుత రోజులలో ఫోటోగ్రఫీ అనేది చాలా దయనీయమైన దుస్థితిలో ఉన్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ ఫోన్, అవి వచ్చిన దగ్గర నుండి ఫోటోగ్రాఫర్స్ రోడ్డున పడ్డారన్నారని అన్నారు. కొన్ని సందర్భాలలో ఫోటోగ్రాఫర్స్ పై దాడులు చేయడం అమానుషమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా ఫోటోగ్రాఫర్స్ కి ఏదైనా సబ్సిడీ ఇచ్చి మేలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం పోటోగ్రఫర్లను లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ప్రతినిధులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్, ఉపాధ్యక్షులు బొమ్మెర నరేష్, ముఖ్య సలహాదారులు మల్లేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఆకారపు విష్ణు, కార్యదర్శి రాపాక ప్రశాంత్, పులి మహేందర్, గోరంట్ల ప్రభాకర్, చందు రాము, దాసరి రాము, శ్రీధర్,ఎలుకపెల్లి రమేష్,మొరిపోజు రాజేష్,లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట అధ్యక్షులు బుద్ధ సునీల్ కుమార్, సెక్రెటరీ గారె నర్సయ్య,ట్రెజరర్ కంది ప్రభాకర్, క్లబ్ సభ్యులు రావుల అనిల్ కుమార్, ఎండి నయీమ్, కానూరి వెంకటేశ్వర్లు, పోగులకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మంథని కి మందకృష్ణ మాదిగ రాక



## వికలాంగుల సమస్యలపై పోరు

## ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

మల్హార్, ఆగష్టు 19 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండలం లోని రుద్రారం గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేశరపు నరేష్ మాదిగ ఆధ్వర్యంలో. వికలాంగుల పెన్షన్ దారుల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మడిపెల్లి శ్యాంబాబు మాట్లాడారు. నేడు మంథని కి మందకృష్ణ మాదిగ వస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోక పోవడంతో వికలాంగులు,వృద్ధులు, వితంతువులు అధిక సంఖ్యలో మంథని కి వచ్చి సమస్యల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వికలాంగుల దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారని వారి పరిస్థితులు అగమ్య గోచరంగా ఉంటే ప్రభుత్వం వారి సమస్యను పట్టించుకోకపోవడం బాధాకరం.ఇచ్చిన మాటను పక్కన పెట్టడం చూస్తుంటే వికలాంగులపై చిన్న చూపు ఉన్నదని స్పష్టమవుతుందనీ అన్నారు.ఇప్పటికైనా వికలాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వికలాంగులకు 6000 వితంతువులకు,వృద్ధులకు ఒంటరి మహిళలకు,చేనేత, 4000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా వారి సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని అన్నారు.వికలాంగులు అందరు ఏకతాటిపై వచ్చి ప్రభుత్వం పై వువ్వెత్తున మరో పోరాటానికి సిద్ధం అయితరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఇంచార్జి దుమ్ము వెంకటేశ్వర్లు, రుద్రారపు రామచంద్రం,జిల్లా యువ సేన మంద తిరుపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాలుగు వాహనాలకు వేలం



### ఎక్సైజ్ సీఐ భాస్కర్

స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 19,మేజర్ న్యూస్ ( సూర్య) :జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఈనెల 21న జనగాం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి ఆదేశాల మేరకు వాహనాల వేలం పాట ఉంటుందని ప్రొబిషన్అండ్ ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు మంగళవారం తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసులలో పట్టుబడినటువంటి రోడ్ వర్తికి సంబంధించిన 4 వాహనాలకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగలవారు వేలం పాటల లో పాల్గొనాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



కాటారం, ఆగస్టు 19, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుమ్మడి సందీప్ మాట్లాడుతూ అందమైన జ్ఞాపకాలను, తీయటి అనుభూతులను, సుమధురమైన జ్ఞాపకాలను, వివిధ ఘటనలను సన్నివేశాలను వెలకట్టలేని దృశ్యాలను 10 కాలాలపాటు పదిలంగా ఉంచేదే ఫోటో అని పేర్కొన్నారు.సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తోట మాధవ్, ప్రధాన కార్యదర్శి బుల్లెడ్ల రాజబాబు, కోశాధికారి నారా నరేందర్ , సభ్యులు మేకల రమేష్, రాజేశ్వరి, లక్ష్మి, పుష్పలత, ఇనుగుల ప్రకాష్, శ్రావణ్, నల్లవేణి దేవేందర్, ధనుంజయ్, శ్యామ్, దినేష్, ప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ



గణపురం ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య: ఫోటోగ్రఫీ పితామహుడు ఫోటో కెమెరా టెక్నాలజీని అభివృద్ధి చేసి, ఫోటోగ్రఫీ సాంకేతికతను , కళను ప్రపంచానికి తెలియజేసిన లూయిస్ మాండే డాగురే జన్మదినాన్ని మంగళవారం గణపురం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం హనుమాన్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ అల్లూరి అనూష చేతుల మీదుగా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షులు యండి షేక్ మదర్ గౌరవ అధ్యక్షులు మోరె రాజు నాగపురి శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి ఇంజపెల్లి కిరణ్ సహాయ కార్యదర్శి లావుడ్య వినోద్ కుమార్ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మరిపెడ,ఆగస్టు 19,మేజర్ న్యూస్(సూర్య):**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బొత్తల తండాలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో పల్లె దవాఖాన డాక్టర్ స్వామి పాల్గొని సుమారు 150 మంది రోగులకు పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు,ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని,ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని,ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, పగటిపూట దోమలు కుట్టడం ద్వారా డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్,చికెన్ గునియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాలల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిల్లో దోమలు అధిక మొత్తంలో గుడ్లు పెట్టి వాటి సంతాన ఉత్పత్తిని పెంచుకుని వాధ్యులకు కారకాలుగా మారే ప్రమాదం ఉందని అలా జరకుండా ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కృష్ణ,జన వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర,సహ కోఆర్డినేటర్ జుజ్జూరి ఉపేంద్ర,సూపర్ వైజర్లు,ఏఎన్ఎంలు,పెద్దలు,యూత్ సభ్యులు,గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీస్ రద్దు కోరుతూ సెప్టెంబర్ 1 న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి




**- పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి**

**మరిపెడ,ఆగస్టు 19,మేజర్ న్యూస్(సూర్య):**

సెప్టెంబర్ 1వ తేదీ పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పిఆర్టీయూ టిఎస్ ఆధ్వర్యములో సెప్టెంబర్ 01 వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి,మరిపెడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఈ.అనంతరావు మరిపెడ పిఆర్టీయూ శ్రేణులతో కలిసి మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ నందు గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది అన్నారు. సీపీస్ ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిందని,సీపీస్ రద్దు అయ్యేంత వరకు పిఆర్టీయూ పోరాటం సాగిస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసే ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న జరిగే ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా కార్యక్రమానికి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ జనరల్ సిఎల్ రోజ్,ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేస్తున్నందున మండలం లోని పిఆర్టీయూ ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో హాజరై ధర్నాని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి సిపిఎస్ రద్దు చేయాల్సిన ఆవశ్యకతను ప్రభుత్వానికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్,మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ రాష్ట్ర బాధ్యులు దోమల లింగయ్య,సునీల్ కుమార్,దత్త ప్రసాద్,జిల్లా బాధ్యులు గండి. కరుణాకర్,సరోజ, గురం వెంకన్న,మండల బాధ్యులు లెనిన్, రవి, జహేదా బేగం,శ్రీను,మంగిలాల్,వెంకటేశ్వరావు, రాజ కుమారి,స్వప్న,శౌరి నివేదిత,ప్రకాష్,శ్రీశైలం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**- సంఘీభావం తెలిపి ధర్నాలు పాల్గొన్న రైతు సంఘం నాయకులు**

**నర్సింహులపేట ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**



యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు సంఘీభావం తెలిపి ధర్నాలు పాల్గొన్న రైతు సంఘం నాయకులు. మంగళవారం మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో రైతులు యూరియా కోసం రోడ్డెక్కారు కొద్దిమందికి యూరియా అందుతుందడంతో ఆందోళన చేశారు. టోకెన్లు ఇచ్చి యూరియా పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్. ఆరుగాలం కష్టం చేసే వరి నాట్లు వేస్తే నెల రోజుల నుండి యూరియాను అరకొరగా పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నార అని రైతు సంఘం నేత గునిగంటి మోహన్ అన్నారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఆగ్రో రైతు సేవ కేంద్రాలకు రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయడం లేదని అన్నారు. అనంతరం రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా రైతులకు సరిపడ యూరియాను పంపిణీ చేయాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మందుల యాకుబ్, పోలెపాక వెంకన్న, రైతులు జాగటి రామ్మూర్తి, బానోత్ బకుడు, జాగటి రాములు, రైతు సంఘం నాయకులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఖాన్ అకాడమీ డిజిటల్ కంటెంట్ పై ఉపాధ్యాయులకు శిక్షణ





**మహబూబాబాద్ ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య)**

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఖాన్ అకాడమీ తరగతులను ప్రభుత్వ పాఠశాలలో ఉపయోగించుటకు కాంప్లెక్స్ స్థాయి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఆరవ తరగతి నుండి 12వ తరగతి చదివే విద్యార్థిని,విద్యార్థులకు మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్,బయలాజికల్ సైన్స్ లలో ఈ కంటెంట్ ఉపయోగించబడుతుంది. ప్రఖ్యాతిగాంచిన ఖాన్ అకాడమీ కాంటెంట్ విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాబోధనలో డిజిటల్ లెర్నింగ్ ని ఇంప్రూవ్ చేయుటకు, విద్యార్థుల్లో ఆలోచనాత్మక శక్తిని పెంపొందించుటకు ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్థాయిని పెంచుటకు పలు దేశాలలో ఉపయోగస్తున్న కంటెంట్ ను వినియోగించుట విద్యార్థులకు ఒక వరం అని, ఇట్టి అవకాశాన్ని ప్రతీ ఒక్క విద్యార్థి ఉపయోగించుకొని వారి భావి జీవితాలకు బంగారు బాటలు వేయవలసిన బాధ్యత ప్రతీ ఉపాధ్యాయుడి మీద ఉందని తెలిపారు. యూపీ కాంప్లెక్స్ పరిధిలోని మాథ్స్,ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ కు చెందిన 36 మంది ఆర్ పి లకు 6 గురు డి ఆర్ పి లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో క్వాలిటీ కోఆర్డినేటర్ ఆజాద్, ఏ ఎస్ సి సంతోష్,జిల్లా సైన్స్ అధికారి బి. అప్పారావు, టీజీ ఎంఎస్ ప్రిన్సిపల్ ఉపేందర్ రావు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**- ఫోటోతో అనేక మధుర జ్ఞాపకాలు**

**- ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు,మోడం సోమేష్**

**దంతాలపల్లి,ఆగస్టు 19(సూర్య న్యూస్)**



దంతాలపల్లి మండల కేంద్రంలో ఎస్సార్ ఫ్లెక్సీ సెంటర్లో ప్రపంచ ఫోటోగ్రఫీదినోత్సవం సందర్భంగా దంతాలపల్లి మండల ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్,డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఫోటోగ్రాఫర్లు నివాళు లర్పించారు అనంతరం మండల ఫోటోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు:మోడం సోమేశ్ మాట్లాడుతూ ఒక్క ఫోటోతో ఎన్నో మధుర జ్ఞాపకాలు కదలాడుతాయి కాలం గిర్రున తిరుగుతున్నప్పటికీ ఫోటో చూడగానే వెనక్కి వెళ్లి ఎన్నో సంవత్సరాల క్రింది ఎన్నో తీపి జ్ఞాపకాలు మనసులో మెదులుతాయి సంతోషం బాధలు మధుర ఘట్టాలు సాధించిన విజయాలు అద్భుత సన్నివేశాలు కాలానుగుణంగా ప్రకృతిలో చోటు చేసుకునే మార్పులను బంధించి పదిలంగా దాచుకొని మళ్లీమళ్లీ చూసుకునే అవకాశం ఫోటో తోనే సాధ్యమవుతుందని అన్నారు 1937లో ఫ్రెంచి దేశస్తులైన లూయిస్ డాగురే మరియు జోసెఫ్ నైస్ ఫోర్ నిప్సే అభివృద్ధి చేసిన డాగ్యురోటైప్ అనే ఫోటో గ్రఫి పక్రియ యొక్క ఆవిష్కరణను పురస్కరించుకొని 1938 ఆగస్టు 19 ఫ్రెంచ్ ప్రభుత్వం ప్రపంచానికి అధికారికంగా ప్రకటించినది అప్పటినుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవమును జరుపుకుంటున్నామని మండల ఫోటోగ్రఫీ అధ్యక్షుడు సోమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో సోమేష్ రాము సాయి మాణిక్య రావు యాకన్న భూపాల్ యుగెందర్ కామరాజు మధు ఉమేష్ సుమన్ వెంకట్ ప్రవీణ్ యకంబ్రం తదితరుకు పాల్గొన్నారు.

## రెండవ రోజు మండల కేంద్రంలో

# విద్యార్థి పోరుగర్జన జీప్ యాత్ర

**- విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు.**

**నర్సింహులపేట ఆగస్టు 19 సూర్య మేజర్ న్యూస్**

రెండో రోజు మండల కేంద్రంలో కొనసాగుతున్న విద్యార్థి పోరు గర్జన జీపు యాత్ర 400 మంది విద్యార్థులతో అంబేద్కర్ సెంటర్లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలానికి చెందిన సోషల్ వెల్ఫేర్ పాఠశాలను,మరిపెడ నుండి నర్సింహులపేట మండలానికి తరలించాలని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపు యాత్ర బృంద సభ్యులు ఎండి అమీర్, గుండ్ల రాకేష్, ఆకాష్ శృతి, మహేష్, బాసు ,సమీర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## భీమదేవరపల్లి మండలంలో పర్యటించిన మినిస్టర్ ఓఎస్డీ

**భీమదేవరపల్లి, ఆగస్టు 19(మేజర్ న్యూస్ సూర్య):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మినిస్టర్ ఓఎస్డీ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పర్యటించారు. మండలంలోని రాంనగర్, రంగయ్యపల్లి, వంగర, రత్నగిరి, గాంధీనగర్, కొప్పూర్, భీమదేవరపల్లి, కొత్తపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గూర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎం పి ఓ నాగరాజు, ఏవో పద్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, పి ఆర్ ఏ ఈ వినయ్ రెడ్డి, ఎస్సై సాయిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుగూరి రాజు, చిట్టంపల్లి ఐలయ్య, ఆదరి రవీందర్, పోగుల శ్రీకాంత్, వల్లెపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్రుని సన్నిధిలో శ్రావణమాస మహాభిషేకం

**భీమదేవరపల్లి, ఆగస్టు 19(మేజర్ న్యూస్ సూర్య):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని చివరి మంగళవారం స్వామివారికి కవచాలు తొలగించి మహన్యాస పూర్వక మహాభిషేకాన్ని నిర్వహించారు. 51 లీటర్ల పంచామృత అభిషేకం, విశేషంగా భస్మాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మాలధారణ చేసిన స్వాములు 27 రోజులు నిష్టగా ఉండి, స్వామివారికి అభిషేకం నిర్వహించిన అనంతరం ఉపవాస దీక్ష చేపట్టి, వీరభద్రుడిని ఖడ్గాలతో కీర్తిస్తూ కొనియాడడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఈఓ కిషన్ రావు,గురు స్వామి మొగిలిపాలెం రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

## అర్హులైన దళితులందరికీ ఇళ్ల స్థలాలుఇవ్వాలి

**నెల్లికుదురు ఆగస్టు19 మేజర్ న్యూస్(సూర్య)**

అర్హులైన దళితులందరికీ ఇండ్ల స్థలాలుఇవ్వాలని బాధితులు వాపోతున్నారు.మంగళవారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన దళితులు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ చందా నరేష్ కి సర్వేనెంబర్ 62 బైబి లో గల ప్రభుత్వ భూమినిదళితులకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలనివినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం భారత దళితులు మాట్లాడుతూగతంలో 2013 సంవత్సరంలో రామన్నగూడెం క్రాస్ రోడ్ వద్ద సర్వేనెంబర్ 62 బై బి ప్రభుత్వ భూమిలోగుడిసెలు వేసామనిదాంతో గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులుఆ గుడిసెలను తగలబెట్టారని దాంతోఆ భూమి ఎవరికి ఇవ్వడం కుదరదని అందులోకొంత భూమిలో వ్యవసాయ మార్కెట్ నిర్మించారనిలఅధికారులు స్పందించి ఎలాగైనా అర్హులు గల దళితులకుఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోబుర్ర ఎల్లయ్య,మెరుగు నర్సయ్య, చెందపాక రామకృష్ణ,గూడెల్లి అశోక్,మెరుగు ఉప్పలయ్య,బోర్ర కృష్ణ,మెరుగు మహేష్,రామన్న దేవేందర్,మెరుగు యాకయ్య,చందపాక యాకయ్య, గూడెల్లి మధు,మెరుగు బిక్షం పాల్గొన్నారు.

## ఎరువుల షాపు లైసెన్స్ రద్దు...

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య)**

ఓ ఎరువుల షాపు లైసెన్స్ సస్పెండ్ చేసినట్లు మహబూబాబాద్ ఏ డి ఏ శ్రీనివాస్ రావు ఓ ప్రకటన లో తెలిపారు. నెల్లికుదురు మండలంలోని నర్సింహులగూడెం క్రాస్ రోడ్ లోని శరత్ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ మరియు సీడ్స్ లో సోమవారం ఎస్పిఐసీ కంపెనీ నుండి వచ్చిన 14.985 మెట్రిక్ టన్నుల 333 బస్తాలు యూరియాను ఈపాస్ మిషన్లో నమోదు చేయకుండా, బిల్లులు ఇవ్వకుండా రైతులకు ఎమ్మార్పీ కంటే ఎక్కువ దరకు అమ్మినట్టుగా తేలడం తో సదరు డీలర్ యొక్క రిటైల్ ఎరువుల లైసెన్సును ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం నిబంధనలను ఉల్లంఘించినందున క్లాస్ 31 అనుసరించి రిటైల్ ఎరువుల లైసెన్సును సస్పెండ్ చేసినట్లు ఏ డి ఏ తెలిపారు.

## మానసిక వేదన తో యువతి మృతి

**గార్ల అగష్టు 19 మేజర్ న్యూస్ ( సూర్య )**

ఒంటరి జీవితం గడపలేక యాసిడ్ తాగి యువతి మరణించిన సంఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ ఐ రియాజ్ పాషా తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలో ని పిన్నిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన గుగులోత్ మేఘన ( 17 ) హైదరాబాద్ లో హాస్టల్ లో చదువుకుంటుంది. గత పది సంత్సరాల క్రితం తన నాన్న చనిపొగ రెండు సంత్సరాల క్రితం తల్లి మరణించింది.అప్పటి నుండి మానసికంగా క్రుంగి పోతూ ఈ నెల రాఖీ పండుగ కు స్వగ్రామం కు వచ్చి తన బాబాయ్ కుమారులకు రాఖీ కట్టింది. అనంతరం ఇంట్లో ఎవరు లేని సమయం లో బాత్రూం శుభ్రం చేసే యాసిడ్ త్రాగిందని వెంటనే గమనించిన కుటుంబసభ్యులు మేఘన ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి తీసుకువెళ్లారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లోని ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సోమవారం మరణించిదని మృతురాలి సోదరుడు వెంకటేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

## తక్షణమే నూతన భవనం ఏర్పాటు చేయాలి...

**మహబూబాబాద్ ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య)**

డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్,రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్య ప్రకాష్,డి ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఇన్చార్జి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యాలయం ముట్టడించి,డి ఐ ఈ ఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదని, విద్యార్థుల సమస్య పట్టించుకోకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటేనని హెచ్చరించారు.తరగతి గదుల్లో గోడలకు కరెంట్ షాక్ తగులుతుండడంతో విద్యార్థులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని చదువుకుంటున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారాన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ ఐ పట్టణ నాయకులు చరణ్, రాకేష్, ప్రవీణ్,వినయ్, తరుణ్, సునీల్, మోహన్, నాగేష్, భరత్, చంటి,రతన్, విద్యార్థులు పాల్గొన్నారు.



## వికలాంగుల సన్నాహక సభను జయప్రదం చేయాలి

**- జిల్లా అధ్యక్షులు ఎండి పాషా**

**- వికలాంగులహక్కులపోరాటసమితిమండలనూతన కమిటీ ఎన్నిక**

**నెల్లికుదురుఆగస్టు19 మేజర్ న్యూస్(సూర్య)**



వికలాంగుల హక్కులపోరాటసమితి మండల నూతన అధ్యక్షులుగా తనను ఎన్నుకున్నట్లు బండారి సారంగం తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లోవీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో చెడుపాక లక్ష్మణ్ అధ్యక్షతనమండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాజిల్లాఅధ్యక్షులు ఎండి పాషాహాజరై మాట్లాడుతూమందకృష్ణ మాదిగ పిలుపుమేరకుతెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంవికలాంగులకు 4000 నుండి6000 పెన్షన్,వృద్ధులకు వితంతువులకు చేయూత పెన్షన్ 2000 నుండి 4000 వరకుపెంచాలని డిమాండ్ చేస్తూసెప్టెంబర్ 9 హైదరాబాద్లో జరిగే మహా గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 29నతొర్రూరు మండల కేంద్రంలోజరగబోయే సన్నాహక సభను విజయవంతం చేయాలని అన్నారు.ఈ సభలకుఅత్యధికంగావికలాంగులు, పెన్షన్ ధారులు హాజరై సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నూతనఉపాధ్యక్షులుగా ముసుపట్ల జ్యోతి,పులి హనుమంతు,అధికార ప్రతినిధి మార్కరాము,ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి ప్రభాకర్,ప్రచార కార్యదర్శిపిడుగు హైమ,సహాయ కార్యదర్శిగుగులోతువెంకన్న లనునూతనంగా నియమించారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా కోఇంచార్జ్ పోలిపాకప్రవీణ్,మండల అధ్యక్షుడు తూళ్ల వెంకన్న,మూర్తి ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ చెడుపాకయాకన్నా,అశోక్,బత్తిపట్ల వెంకన్న,బిక్షం, యాకూబ్,సలుగుఐలయ్య,ఆకుల రాములు,ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పట్ల పిఆర్టియు శాస్త్రీయ వైఖరి కలిగి ఉంది

**- పిఆర్ టి యు జిల్లాఅధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి**

**- సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన పిఆర్టియుటిఎస్**



**నెల్లికుదురు ఆగస్టు19 మేజర్ న్యూస్(సూర్య)**

ఉపాధ్యాయుల సమస్యల పట్ల పిఆర్ టియుటిఎస్ శాస్త్రీయ వైఖరిని కలిగి ఉండిసమస్యల సాధనకు కృషి చేస్తుందనిజిల్లాఅధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని మునిగలవీడుఎంపీపీఎస్ పాఠశాలలో మండల శాఖ అధ్యక్షులు కొత్త నరసింహారెడ్డి,ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పిఆర్ టి యుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం జిల్లా అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూఉపాధ్యాయుల సమస్యల పట్ల ముందడుగు వేస్తూ,సమస్యల సాధనలోమొనగాడి సంఘంగా పేరుపొందిందనిఅన్నారు.దేశంలోనే అత్యధిక నమోదుకలిగిన సంఘంగా పి ఆర్ టి యు నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి,రాష్ట్ర బాధ్యులు సాయిలు,లక్ష్మణ్,జిల్లా బాధ్యులు జే శ్రీనివాస్, మండలబాధ్యులు గోపు రాజేశ్వర్ రెడ్డి, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- పార్టీకి ద్రోహం చేసినవారిని తిరిగి తీసుకోం...
- రిజర్వేషన్ల పేరుతో బీసిలను మోసంచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి.





**సంగెం, ఆగస్టు 19 (మేజర్ న్యూస్ సూర్య )**

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి అన్నారు. మంగళవారం సంగెం మండలంలోని కృష్ణానగర్, ఎల్గూర్ రంగంపేట, ఎల్గూర్ స్టేషన్,నర్సానగర్,బిక్కోజీ నాయక్ తండా,కుంటపల్లి,చింతలపల్లి గ్రామాలలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలలో ఒక్క గ్యారెంటీ హామీని కూడా అమలు చేయలేదని అన్నారు.మహిళలకు 2500, వృద్ధులకు 4000 పింఛన్,వికలాంగులకు 6000 పింఛన్,కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం,విద్యార్థులకు స్కూటీలు,నిరుద్యోగ భృతి 3000 ఇలా ఏ ఒక్క హామీ కూడా ఇవ్వకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి నాటి కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ ప్రతిపాదన తెచ్చి బీసీలను మభ్య పెట్టాలని చూస్తున్నారని అది కార్యరూపం దాల్చే ప్రసక్తే లేదని అన్నారు.రైతులకు రైతు భరోసా పేరిట బకాయి పడ్డ 27 వేల కోట్ల ధనం ఏమైనట్టు అని ప్రశ్నించారు.

ఇదే ఎల్గూరు రంగంపేట సొసైటీ గోదాం వద్ద బస్తా యూరియా కోసం రైతులు నెల రోజుల నుండి యూరియా కొరతతో తిప్పలు పడుతున్నారని,అదే కేసీఆర్ ప్రభుత్వంలో యూరియా కొరత ఉండేది కాదని అన్నారు...ఈ సమావేశాలకు రాష్ట్ర నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు,మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,ప్రధాన కార్యదర్శి జక్క మల్లయ్య,సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి, సమన్వయ కమిటీ సభ్యులు పూజారి గోవర్ధన్,మన్సూర్ అలీ, మండల నాయకులు సుతారి బాలకృష్ణ,యార బాలకృష్ణ,జున్న రాజు,యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,బొమ్మల శంకర్, బందెల రమేష్ బాబు,చిర్ర రాజు,చిర్ర రాజు కుమార్ ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న డాక్టర్ చిలుమోజు వెంకట నరసింహా చారి



**దేవరుప్పుల ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన డాక్టర్ చిలుమోజు వెంకట నరసింహా చారికి కామర్స్ డిపార్ట్మెంట్ నుండి గౌరవ డాక్టరేట్ పట్టా వరించింది. సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొగులారం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ వి. నారాయణన్, కామర్స్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపాల్ ఇంద్రకంటి శేఖర్, డీన్ ప్రొఫెసర్ క్రిష్ణ చైతన్య, హెచ్ఓడి ప్రొఫెసర్ గంగాధర్, పిఓఎస్ ప్రొఫెసర్ ప్యాట్రిక్, గైడ్ ప్రొఫెసర్ క్రిష్ణ కుమార్ డాక్టర్ చిలుమోజు వెంకట నరసింహా చారిని ప్రత్యేకంగా అభినందించారు. చారిని పెంచి పోషించిన మేనత్త గుడిపల్లి నీలమ్మ, తల్లిదండ్రులు చిలుమోజు నరహరి - ప్రమీల వారు కన్న కలలను డాక్టర్ వెంకట నరసింహ చారి సాకారం చేశారు. భార్య చిలుమోజు భారతి, కూతురు కార్తీక, కుమారుడు నాగ సాయి తేజ, అక్క పసుపోజు చంద్రకళ, బావ పసుపోజు ఉపాచారి, దేవరుప్పుల గ్రామ పెద్దలు ప్రజలు, స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు, పెద్దలు వీరనారి చాకలి ఐలమ్మ, ఉమెన్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ, ప్రిన్సిపాల్ లోక పావని, కామర్స్ విభాగం హెచ్ఓడి సబిహ షరీఫ్, ప్రొఫెసర్ నజియా మేడమ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శైలజ మేడమ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలుమోజు వెంకట నరసింహ చారి తన ఆనందం వ్యక్తం చేశారు. ఈ దేవరుప్పుల గ్రామంలో ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులకు గైడ్ గా ఉంటూ సూచనలు సలహాలు అందజేస్తానని తెలిపారు.

## ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి

**- పాలకుర్తి సీఐ వి. జానకిరామ్ రెడ్డి,ఎస్సై దూలం పవన్ కుమార్**

**పాలకుర్తి ఆగస్ట్ 19 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండలంలో గణేష్ మండపాల ఏర్పాటు, నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https:// police portal. tspolice.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని పా లకుర్తి సీఐ వి.జానకిరామ్ రెడ్డి,ఎస్ఐ దూలం పవన్ కుమార్ తెలి పారు. ఆన్లైన్ నందు అనుమతులు తీసుకోవడం వల్ల మండపాల ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేస్తున్నారు అనే పూర్తి సవ చారం పోలీసు శాఖ వద్ద ఉంటుంది, నవరాత్రి ఉత్స వాలు ముగిసే వరకు పోలీసు భద్రత కల్పించడం సుల భంగా ఉంటుంది అన్నారు. మండపం నిర్వ హణ, మండ పం నకు సంబంధించిన సమాచారంసులభతరం అవుతుంది, త ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులు వుగా ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపినారు.

## కేసముద్రం,ఇనుగుర్తి మండలాలలోని హైస్కూల్స్‌కు చెస్ బోర్డుల బహుకరణ..

**కేసముద్రం,ఆగస్టు 19:**

కేసముద్రం,ఇనుగుర్తి మండలాల విద్యార్థుల క్రీడా ప్రోత్సాహానికి అమెరికాలో నివాస ముంటున్న వెంకటగిరి గ్రామానికి చెందిన ఎన్ ఆర్ ఐ గుజ్జ శ్రీనివాస రావు,ఆయన సతీమణి మంజుల దంపతులు విశేష సహకారం అందించారు.విద్యార్థుల ఆలోచనా శక్తి, మేధస్సు అభివృద్ధి కోసం మండలం లోని 14 ప్రభుత్వ హైస్కూల్స్‌కు ఒక్కొక్క పాఠశాలకు 6 చొప్పున చెస్ బోర్డులు బహుకరిం చారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, బండారు నరేందర్, ధన్నసరి సింగిల్ విండో చైర్మన్ మర్రి రంగారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేశ్,బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ..అమెరికాలో నివసిస్తూ స్వగ్రామ విద్యార్థుల అభివృద్ధికి అంకితభావంతో ముందుకు వస్తున్న గుజ్జ శ్రీనివాసరావు, మంజుల దంపతులు నిజమైన ఆదర్శ దాతలు అన్నారు.చెస్ ఆట విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని, వ్యూహా త్మక ఆలోచనను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని దాత అభిప్రాయపడ్డారు.



స్వగ్రామ విద్యాభివృద్ధికి అంకితభావంతో చేసిన గుజ్జ శ్రీనివాసరావు, మంజుల దంపతుల సహకారం కేసముద్రం మండల విద్యా రంగంలో చిరస్మరణీయంగా నిలుస్తుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**పాలకుర్తి ఆగస్ట్ 19 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రంలో 188 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ మండే డాగురేకు మండల ఫోటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడు రాపోలు రాంబాబు పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాటల్లో చెప్పలేని మధుర జ్ఞాపకం వేయి మాటలు చెప్పలేని భావన ఫోటో మాత్రమే చెప్తుందని, మన మధుర జ్ఞాపకాలని తదితరులకు అందిస్తుందని, నిత్యజీవితంలో సంఘటనలకు నిలువెత్తు సాక్ష్యం ఒకటేనని తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఫోటోగ్రాఫర్ కు ఆసరా పెన్షన్ ఇవ్వాలని,అదేవిధంగా ఫోటో స్టూడియో కు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ రాపోలు లక్ష్మణ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ పట్టూరి శ్రీనివాస్, ఎడవెల్లి వెంకన్న, కార్యదర్శి గజ్జి రాజు, గుడికందుల నరేష్, చిలుముల్ల బాబు, బొమ్మగాని ప్రదీప్ కుమార్, వర్తమాన శ్రీనివాస్, పన్నీరు సంతోష్, శ్రీకాంత్, ఎలిగేటి సోమన్న, మార్గం సతీష్, కొత్తూరు మధు, మహేష్, సురేష్, పాల్గొన్నారు.

# యూరియా బ్లాక్ చేసి,కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- యూరియాకు బదులు నానో యూరియాను వాడండి
- మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 19.**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశానుసారం బయ్యారం మండలంలోని ఎరువులు,పురుగు మందులు షాపు యాజమానులతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మండల ప్రత్యేక అధికారి ఏడిఏ శ్రీనివాసరావు అధ్యక్షతన మండల తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో పోలిస్ శాఖ, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో యూరియా అమ్మకాలు,కొనుట,ఇతర విషయంలో ఎరువులు షాపుల యాజమాన్యం యూరియా అధిక ధరకు విక్రయించిన వారిపై తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు.ఎరువులు,పురుగు మందుల షాపు యాజమానులు,సోసైటీ కీ సంబందించిన వాళ్ళు ప్రతి రోజు తప్పనిసరిగా షాపులోని స్టాక్ కు సంబంధిత క్లోసింగ్ బ్యాలెన్స్, ముగింపు నిల్వ వివరాలు పంపించాలని,యూరియా అమ్మకాలు చేసిన విషయంలో రైతులతో జాగ్రత్తగా వ్యవహరించాలి.ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో యూరియా అమ్మకూడదు.నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా వాడకంలో మెలకువలు పాటించాలి.యూరియా అమ్మకంలో తప్పని సరిగా బయోమెట్రిక్ పద్ధతిలోనే జరగాలని,మండల రైతులకు మాత్రమే అమ్మకాలు జరపాలి.యూరియా స్టాక్ (నిల్వలు) ఉన్న ప్రతి యాజమాని అమ్మకాలు జరపాలి,అధిక ధరలకు యూరియా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ రవి కుమార్,ఫెర్టిలైజర్ సంఘ అధ్యక్షులు సూరం సుధాకర్ రెడ్డి,మండల ఎరువులు,పురుగుమందులు షాపుల యజమానులు, సొసైటీ సిఈఓ,తదితరులు పాల్గొన్నారు.



## వావిలాల పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత డైరీ పంపిణీ

**పాలకుర్తి ఆగస్ట్ 19 మేజర్ న్యూస్ (సూర్య)**




పాలకుర్తి మండలం వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు ఉచిత డైరీ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య ఆధ్వర్యంలో ఈ డైరీలను పాఠశాల ఉపాధ్యాయుడు నేతి కొండయ్య తన తల్లి నేతి శశిరేఖ జ్ఞాపకార్థం విద్యార్థులందరికీ డైరీలను ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎంపీడీవో రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలకు హోంవర్క్ చేయడంలో పాఠశాలకు సక్రమంగా హాజరు కావడానికి ఉపయోగపడుతుందని మరియు తల్లిదండ్రులకు పాఠశాలకు మధ్య వారధిలా పనిచేస్తుందని అన్నారు. డైరీలను బహూకరించిన నేతి కొండయ్య కి విద్యార్థులు అందరి పక్షాన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అనిల్,ఉపాధ్యాయ బృందం సోమాని నాయక్,బాలాజీ, జస్సింతారాణి, జ్ఞాన కుమారి, సుగుణాదేవి,నీలకంఠం, మంజుల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో రెండు గొర్లు మృతి

**నెల్లికుదురు,ఆగస్టు19మేజర్ న్యూస్ (సూర్య)**

విద్యుత్ షాక్కు గురైరెండుగొర్లుమృతిచెందినసంఘటనమంగళవారం మండలంలోని మేచరాజుపల్లిలో చోటు చేసుకుంది. గొర్ల యజమాని నక్క యాకయ్య యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం ఇంటి నుంచి గొర్లుమేతకు వెళ్తున్న క్రమంలో ఊరి చివరన ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద మేతమేస్తున్న క్రమంలో ట్రాన్స్ఫార్మర్ కు బిగించిన ఎర్త్ తీగకు విద్యుత్ సరఫరా కావడంతో తీగకు తగిలి రెండు గొర్లు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతి చెందిన గొర్ల విలువ 30000 ఉంటుందన్నారు. కాగా ట్రాన్స్ఫార్మర్ వద్ద చెట్లు విపరీతంగా పెరిగి ఉన్నాయని వాటి వల్ల ప్రమాదం ఉందని పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని, విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానేగొర్లు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విచారణ జరిపి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

- పలు సూచనలు చేసిన బయ్యారం విద్యుత్ శాఖ ఏఈ సుమన్

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 19.**

బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షాలకు సంబంధించి విద్యుత్ వినియోగదారులు, రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు ఏఈ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు.1. తడి బట్టలు,తడి చేతులతో విద్యుత్ తీగలు,స్విచ్ లు తాకవద్దు. 2. తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, ఎలక్ట్రిక్ తీగలు,ఇతర పరికరాలను ముట్టుకోకండి.తడి చేతులతో ఎలక్ట్రిక్ స్విచ్ ఆన్/ఆఫ్ చేయకండి. 3.ఇళ్లలో తడి నేలపై ఎలక్ట్రిక్ తీగలు, పరికరాలు పడకుండా జాగ్రత్తపడండి. 4. ఇండ్లలో బట్టలు ఆరవేసే జె వైర్ దండెము/వైర్ల వలన విద్యుత్ వైర్ల లో ఇన్సు లేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా ప్రమాదాలను నియంత్రించవచ్చున్నారు. 5. వర్షంలో తెగి పడిన తీగలపై చెట్లు పడివున్నా,వాహనాలపై పడివున్నా దగ్గరగా వెళ్లవద్దు. 6. ఇళ్లలో ఎలక్ట్రిక్ పరికరాలు వాడిన తర్వాత స్విచ్ ఆఫ్ చేయడం అలవాటు చేసుకోండి.వర్షము నీటితో నిండిన ప్రదేశాల్లో, పొలాల్లో, రోడ్లలో ఉన్న ఎలక్ట్రిక్ లైన్ల దగ్గర తిరగవద్దు.7. పిల్లలు ఎలక్ట్రిక్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ల దగ్గర ఆడకూడదు.8. ఇంటిలోకి వచ్చే లైన్ సరిగ్గా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోండి. 9. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగి పడివుంటే, వాటిని తాకవద్దు. తెగి పడిన తీగలు, పరికరాలు కనిపిస్తే 1912 నంబర్ కీ సమాచారం ఇవ్వండి. 10. అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.11. ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి, నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను వ్యవసాయ మోటార్లకు, గృహాలలో నాణ్యత గల, అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించండి.12. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు.దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది.13. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.14. రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకొకూడదని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు. కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు.15. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన ఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912కు సంప్రదించాలని కోరారు.



## భూపతిపేట ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించిన
# జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా. బి. రవి రాథోడ్



**గూడూరు ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య):** మంగళవారం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా బి. రవి రాథోడ్ మండలంలోని భూపతిపేట గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించి వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆరోగ్య కేంద్రంలో లభ్యమవుతున్న సదుపాయాలు, అవసరమైన ఔషధాల నిల్వ, ప్రజారోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ముఖ్యంగా, తల్లీ-శిశు ఆరోగ్య సేవలు, టీకాల కార్యక్రమం, మధుమేహం, రక్తపోటు వంటి అసంక్రమణ వ్యాధుల తనిఖీ, అలాగే నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిపై సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు అనంతరం జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లతో సమావేశమై స్థానిక ఆరోగ్య అవసరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యపథకాలు సమర్థవంతంగా అమల వుతున్నాయో లేదో సమీక్షించారు. ఆరోగ్య సిబ్బంది కృషిని అభినందిస్తూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, కాలానుగుణ వ్యాధులు సంక్రమించే సమయం కాబట్టి సిబ్బంది అందరూ అందుబాటులో వుండాలని, అత్యవసరమైతే తప్ప సెలవులు మంజూరు చేయబడవని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దు

- జిల్లాలో రైతులకు యూరియా ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుంది
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్నాథ్ కేకాన్



**గూడూరు ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య :** ఉద్దేశ పూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దు జిల్లాలో రైతులకు యూరియా ఇబ్బంది కలగకుండా పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రామ్నాథ్ కేకన్ అన్నారు మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాం నాథ్ కేకాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ గోదాములో నిల్వ ఉన్న యూరియా బస్తాలను పరిశీలించారు. రైతులకు ఎరువులు సమయానికి అందేలా గోదాంల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం జరగకూడదని స్పష్టం చేశారు. గోదాంలలో నిల్వ ఉంచిన ఎరువులను కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీ చేయాలని అన్నారు. వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా కోసం రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని యూరియాను సకాలంలో అందించాలన్నారు. యూరియా స్టాక్‌ను ప్రభుత్వ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లతో పాటు ప్రైవేట్ డీలర్ల ద్వారా కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు తమ అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో యూరియా కృత్రిమ కొరత తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. జిల్లాలో రైతులకు ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆయన అన్నారు, వీలైతే టోకెన్ స్మార్ట్ ల ద్వారా అమ్మకాలు జరపాలని సూచించారు. పూర్తిస్థాయిలో యూరియా అమ్మకాలపై పోలీస్ యంత్రాంగం దృష్టిపెట్టిందన్నారు, అన్ని మండలాలకు యూరియా నిలువలు వచ్చేలా ప్రభుత్వం, అధికారయంత్రాంగం కృషి చేస్తుందని, ప్రతి మండలానికి యూరియా లోడ్ లు వస్తాయని, రైతులు కొంత సంయమనంతో వ్యవహరించాలని కోరారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు గూడూరు పిఎస్ ఎస్ఐ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ లింగారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఎమ్మార్వో నాగ భవాని, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డి సి ఓ ఎన్వి రావు, ఏవో ఎండి అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.



## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అతిథి ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 19**



బయ్యారం మండలంలో గల కేజీబీవీ పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ సిఆర్టి ఇంగ్లీష్ సబ్జెక్టు బోధించుట కొరకు ఖాళీ కలదు. మహబూబాబాద్ జిల్లాలో గల ఆసక్తి గల మహిళా అభ్యర్థులు కేజీబీవీ బయ్యారం నందు ఆగస్టు 21 తేదీ సాయంత్రం 4:00 గంటలలోపు దరఖాస్తులు అందచేయవలసిందిగా కోరడమైనది. అర్హతలు: మహబూబాబాద్ జిల్లా నివాసి అయి ఉండాలి. డిగ్రీ బి.ఏ లో ఇంగ్లీష్ మెయిన్ సబ్జెక్ట్ కలిగి ఉండవలెను. (లేదా) ఎం.ఏ ఇంగ్లీష్, బి.ఎడ్ లో మెథడాలజీ ఇంగ్లీష్ తప్పనిసరిగా కలిగి ఉండవలెను. కేజీబీవీ నియమావళి ప్రకారం, రొటేషన్ పద్ధతిలో నైట్ డ్యూటీ చేయవలసి ఉంటుంది. నెలకు జీతం 18,000 వేలు. ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా మండల విద్యాశాఖాధికారి దేవేంద్ర చారి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**- బిజెపి మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్..**

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 19**



బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావం మూలంగా గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ప్రభావం మూలంగా నీటితో నుండి చెరువులు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న కారణంగా బయ్యారం మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ప్రజలను కోరారు. వర్షాలు ప్రభావం మూలంగా ఎక్కడ చూసినా నీటితో దర్శనమిస్తుండటంతో ప్రజలు ముఖ్యమైన పనులు ఉంటే తప్ప ఈ నాలుగు రోజులు ఇళ్లలో నుంచి బయటికి రావద్దని ప్రజలను కోరారు. పొలాల్లో, ఇళ్ల వద్ద, ఉన్న విద్యుత్ స్తంభాలు సైతం వర్షాలకు తడిసి ఉండటం వలన వాటి కూడా తాగకుండా దూరంగా ఉండాలని, వర్షాల వల్ల స్తంభాలకు విద్యుత్ సరఫరా అయ్యే అవకాశం ఉన్న కారణంగా వీటిని తాకితే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తుమ్మల శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. గోడలు తడిసి విద్యుత్తు స్విచ్ బోర్డులో కరెంటు సరఫరా అయ్యే అవకాశాలు ఉన్న దృష్ట్యా వీటి విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. వర్షాలు వల్ల పిడుగులు పడే అవకాశాలు ఉన్న దృష్ట్యా చెట్లు వద్దకు బయట ప్రదేశాల్లో తిరగవద్దని సూచించారు. వర్షాల కారణంగా ఇబ్బందులు గురైన ప్రజలకు బీజేపీ కార్యకర్తలు సహాయ సహకారాలు అందించాలని కార్యకర్తలకు సూచించారు. వర్షాలు కారణంగా దూర ప్రాంతాలకు వెళ్లేవారు సైతం ప్రయాణాలు విరమించుకోవాలని, అత్యవసర అనుకుంటే తప్ప ప్రయాణాలు చేయవద్దని సూచించారు. తల్లిదండ్రులు చిన్నపిల్లలను సైతం ఇళ్లల్లో నుంచి బయటకు పంప వద్దని జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల నుంచి బయట పడవచ్చు అని ఆయన కోరుతున్నారు.

## పాలకుర్తి మాజీ ఎంపీపీ నాగిరెడ్డి తండ్రి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి ఆగస్ట్ 19 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తి మండలం రాఘవపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి తండ్రి రామయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకుని మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆయన ఇంటికి వెళ్లి వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ,కుటుంబ సభ్యులను పరామర్శించిన పరామర్శించారు. దయాకర్ రావు చివరి వరకు రామయ్య పడే మోశి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఆయన వెంట జిల్లా, మండల , గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు , యూత్ సోషల్ మీడియా నాయకులు ఉన్నారు.

# యూరియా కోసం రైతులు పట్టణాలకు పరుగు

**- అధిక ధరలకు యూరియా అమ్మకాలు చేపట్టినప్పటికీ పట్టించుకోని పాలకులు అధికారులు**

**- ఆగ్రోస్ కేంద్రాలలో సైతం రైతులకు అధిక ధరలకు విక్రయాలు**

**నడి కూడా ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య**

ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఒకవైపు వారి నాట్లు మరోవైపు పత్తి పంటలను కాపాడేందుకు అవసరమైన యూరియా గ్రామాల్లో లభించకపోవడంతో పట్టణాలకు నడికుడ మండల రైతులు పరుగులు తీస్తున్నారు. పంటలను కాపాడుకునే ఆతృతతో ఉన్న రైతులను వ్యాపారస్తులు 270 రూపాయలకు ఇవ్వవలసిన యూరియా బస్తాలు 300 అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ పనులు మానుకొని యూరియా బస్తాల కోసం ఆగ్రోస్ సేవ కేంద్రాలకు వెళ్తున్న రైతులకు సైతం ఆధార్ కార్డు వ్యవసాయ భూమి పాసుబుక్ తీసుకొని వెళ్ళిప్పడికి ఒక రైతుకు ఒకటి నుండి రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఎరువులు పురుగు మందుల వ్యాపారస్తులు కొందరు యూరియా బస్తాలతో కాంప్లెక్స్ బస్తాలు లింకు పెడుతున్న అమ్మకాలు సాగిస్తున్నారని కాంప్లెక్స్ బస్తాలు అవసరం లేకుండా చెల్లించి సైతం కొనుగోలు చేస్తున్నామని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు సరిపడా యూరియా బస్తా నిల్వ ఉన్నాయని రైతులు అధికంగా కొనుగోలు చేసి వాడ వద్దని చేస్తున్న ప్రకటనలు అమలుకు నోచుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో వరి నాట్లు మండలంలో జోరుగా సాగుతున్న క్రమంలో రైతులకు యూరియాతో పాటు ఇతర కాంప్లెక్స్ మూలంగా విపరీతమైన ఆర్థిక భారం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు వ్యాపారస్తులు రాజకీయ పరపతి ఉన్న నేతలు కావడం వారి బినామీల పేరున ఆగ్రోస్ కేంద్రాలను మంజూరు పొంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్ధారించిన ధరకు అమ్మకాలు సాగించకుండా ఇతర షాపులకు యూరియా బస్తాలను తరలిస్తున్నారని రైతుల నుండి ఆరోపణలు వినవస్తున్నాయి. కాంప్లెక్స్ యూరియా ఇతర పురుగు మందుల ధరలను ఎరువులు పురుగు మందుల దుకాణాలలో రైతులకు కనిపించే విధంగా ధరల పట్టికను ఉంచాలని అధిక ధరలకు అమ్మకాలు సాగిస్తే కట్టి చర్యలు తీసుకుంటామని వస్తున్న ప్రకటనలు ప్రకటనలకి పరిమితం అవుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రాథమిక సహకార సంఘాల ద్వారా ప్రతి గ్రామంలో కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు గ్రామాలలో విక్రయాలు జరపాలని రైతులు రైతు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.




## 1.4కేజీల గంజాయి పట్టువేత

**- గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్**

**- ఎస్సై రమేష్ బాబు**



**నెల్లికుదురుఆగస్టు19మేజర్ న్యూస్(సూర్య)**

ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు మాదకద్రవ్యాల నిర్మూలనపైపోలీసుశాఖఉక్కుపాదాంమోపినఘటన మండలంలో చోటు చేసుకుంది. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం నెల్లికుదురురామకృష్ణ క్రాస్ రోడ్ వద్దపోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగాఅనుమానాస్పదంగా కనబడిన వ్యక్తినితనిఖీ చేయగాఅతని వద్దగంజాయి లభ్యమవడంతోవెంటనేఎస్సై రమేష్ బాబు అరెస్టు చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ కేలోతు చందులాల్ తండ్రి మాన్సింగ్(77),కేలోతునవీన్ ఇరువురు కొడకండ్ల మండలంరేగుల గ్రామానికి చెందిన వారిని,రాజమండ్రిలో గుర్తు తెలియని వద్ద వ్యక్తుల నుండితక్కువ ధరకు కొనినెల్లికుదురు చుట్టుపక్కల ప్రాంతాలలో100 గ్రాముల చొప్పున ప్యాకెట్లు తయారు చేసిఅమ్ముతున్నట్లు తెలిపాడనిఅన్నారు. మొత్తం వారి వద్దకేజీ 400 గ్రాముల గంజాయి స్వాధీన పరుచుకున్నామని,దాని విలువ సుమారుగా70 వేల రూపాయలు ఉంటుందని అన్నారు. పట్టుబడ్డ వ్యక్తిని అరెస్టు చేసి ఎస్పీ వద్దకుతీసుకెళ్లడంతోకేసు నమోదు చేసి జైలుకు పంపడంజరిగిందని,పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ..

**కేసముద్రం,ఆగస్టు 19:**



పీఏసీఎస్ కేసముద్రం సొసైటీకి కేసముద్రం పాయింట్ కు 222 యూరియా బస్తాలు, కల్వల పాయింట్ కు 222 బస్తాలు,పీఏసీఎస్ ధన్నసరి సొసైటీకి ఉప్పరిపల్లి పాయింట్ కు 222 బస్తాలు, పెనుగొండ పాయింట్ కు 222 బస్తాల యూరియాను వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలోని రైతులకు పట్టాదార్ పాస్ బుక్,ఆధార్ కార్డు ఆధారంగా ప్రతి రైతుకు ఒక బస్తా చొప్పున యూరియా పంపిణీ చేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ కే.అనిల్ కుమార్,కేసముద్రం సొసైటీ,ఉప్పరపల్లి సొసైటీ,కల్వల సొసైటీలను,కేసముద్రం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను, మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాల కులు అజ్మీరా శ్రీనివాసరావు,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, కేసముద్రం డిప్యూటీ తహసీల్దార్ ఎర్రయ్యలతో కలిసి పంపిణీ జరిగిన విధానము,గోదాము బ్యాలెన్స్,స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్,పీఓఎస్ మిషన్ బాలన్స్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ..రైతులకు ఈ వర్షాకాలం సీజన్లో కావలసిన యూరియాను విడతల వారిగా తెప్పించి సరఫరా చేస్తామని, రైతులు ఎవరు అధైర్యపడవద్దని, ఎరువుల డీలర్లు ఎవరైనా యూరియా ను అధిక ధరలకు విక్రాయించినా, ఉండి ఇవ్వక పోయినా ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా నానో యూరియాను అలవాటు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూ బాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్, కరుణాకర్,ఆయా క్లస్టర్ ల వ్యవసాయ విస్తరణ అధికారులు,పీఏసీఎస్ సీఈఓ లు, పోలీస్ శాఖ సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## సన్నాలకు "బోనస్" ఉట్టి ముచ్చటేనా....!

**- 3 నెలలు గడుస్తున్నా డబ్బులు రాలేదు**

**- తీవ్ర ఇబ్బందుల్లో రైతులు**

**- టీఆర్ఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు**

**నడికూడ ఆగస్టు 19 మేజర్ న్యూస్ సూర్య**



సన్నాలకు బోనస్ ఉట్టి ముచ్చటేనా అని రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు విమర్శించారు. ఆయన మాట్లాడుతూ సన్నాల కు బోనస్ డబ్బులను వారంలోనే చెల్లిస్తామన్న కాంగ్రెస్ సర్కార్.. మూడు నెలలు గడుస్తున్నా చెల్లించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. సర్కారు రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవరించాలని కోరారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వెంటనే బోనస్ డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమది రైతు ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. ఆచరణలో ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ప్రజలు, రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఆరుగాలం శ్రమించి పంట పండించే అన్నదాతకు ప్రభుత్వం అండగా నిలవాలని స్పష్టం చేశారు. రైతుకు లాభం చేకూర్చాలని ఆలోచన ప్రభుత్వానికి ఉంటే వెంటనే తగు చర్యలు చేపట్టాలని సూచించారు.

## కారోబార్ బత్తిని వెంకన్నకు పితృవియోగం



**దేవరుప్పుల ఆగస్టు 19 మేజర్ న్యూస్ (సూర్య):**

దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన గ్రామ పంచాయితీ కారోబార్ బత్తిని వెంకన్న తండ్రి బత్తిని యాదయ్య అనారోగ్య కారణంతో సోమవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రైతు సంఘం రాష్ట్ర నాయకులు మోకు కనకారెడ్డి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ జిల్లా కోశాధికారి బస్వ రామచందర్ సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు కొంగరి సుధాకర్ కోశాధికారి ఉప్పుల ఐలయ్య సభ్యులు ప్రతాప్ మడికొండ నరసయ్య ఎల్లయ్య లావణ్య రామచంద్రు సంజీవ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు మండలానికి చెందిన గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొని సంతాపం తెలిపారు

## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కొండపల్లి కుమారస్వామి

**పాలకుర్తి ఆగస్ట్ 19 మేజర్ న్యూస్ (సూర్య)**



మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన కొండపల్లి కుమారస్వామి ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పూటం పురుషోత్తం రావు పటేల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ మున్నూరు కాపు సంక్షేమం కొరకు, మున్నూరు కాపుల ఐక్యత కొరకు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.